31. [(*)] (ఇబ్రాహీమ్) అడిగాడు: "ఓ సందేశహరులారా (దేవదూతలారా)! అయితే మీరు వచ్చిన కారణమేమిటి?"

32. వారన్నారు: "వాస్తవానికి, మేము నేరస్థులైన జనుల వైపునకు పంపబడ్డాము.

33. "వారి మీద (కాల్చబడిన) మట్టి రాళ్ళను కురిపించటం కోసం![9]

34. "నీ ప్రభువు తరఫునుండి గుర్తువేయ బడిన(రాళ్ళు);[10] మితిమీరిప్రవర్తించేవారికొరకు!"

35. అప్పుడు మేము అందులో ఉన్న విశ్వాసులందరినీ బయటికి తీశాము.[11]

36. మేము అందు ఒక్క గృహం తప్ప![12] ఇతర విధేయుల (ముస్లింల)[13] గృహాన్ని చూడలేదు.

قَالَ فَمَا خَطْبُكُمْ أَيُّهَا الْمُرْسَلُونَ ﴿٣١﴾

قَالُوٓا۟ إِنَّآ أُرْسِلْنَآ إِلَىٰ قَوْمٍ مُّجْرِمِينَ ﴿٣٢﴾

لِنُرْسِلَ عَلَيْهِمْ حِجَارَةً مِّن طِينٍ ﴿٣٣﴾

مُّسَوَّمَةً عِندَ رَبِّكَ لِلْمُسْرِفِينَ ﴿٣٤﴾

فَأَخْرَجْنَا مَن كَانَ فِيهَا مِنَ الْمُؤْمِنِينَ ﴿٣٥﴾

فَمَا وَجَدْنَا فِيهَا غَيْرَ بَيْتٍ مِّنَ الْمُسْلِمِينَ ﴿٣٦﴾

---

9. చూడండి, **11:82**.

10. ముసవ్వమతున్: అంటే ప్రత్యేకించబడినవి.

11. వివరాలకు చూడండి, **11:77** మరియు **15:61**.

12. ఆ ఇల్లు లూ'త్ ('అ.స.) యొక్క ఇల్లు. అతని ఇద్దరు కుమార్తెలు మరియు కొంతమంది విశ్వాసులు. అంతా కలసి దాదాపు **13** మంది మాత్రమే ఉంటారు. లూ'త్ ('అ.స.) భార్య వారితో చేరక, సత్యతిరస్కారులలో చేరిపోతుంది.

13. ఒకరు దైవప్రవక్త (సఅస)ను ప్రశ్నిస్తారు: 'ఇస్లాం అంటే ఏమిటి?' అతను ('స'అస) అంటారు: '(**1**) లా ఇలాహ ఇల్లల్లాహ్ (షహాదహ్) సాక్ష్యం పలకడం, (**2**) నమా'జ్ స్థాపించడం, (**3**) 'జకాత్ ఇవ్వడం, (**4**) రమజాన్ నెలలో ఉపవాసముండడం మరియు (**5**) 'హజ్జ్ చేయడం.' అని అంటారు, తరువాత 'ఈమాన్ అంటే ఏమిటి?' అని ప్రశ్నిస్తే, అతను ('స'అస) అంటారు:'(**1**)అల్లాహ్(సు.తా.)ను విశ్వసించడం,(**2**) ఆయనదూతలను,(**3**) దివ్యగ్రంథాలను, (**4**) ప్రవక్తలను, (**5**) పునరుత్థానదినాన్నిమరియు (**6**)ఖద్ర్(మంచి లేక చెడుఏదిసంభవించినా అల్లాహ్ తరఫునుండేనని) విశ్వసించడం.' అంటే హృదయ పూర్వకంగా ఈ విషయాలను నమ్మడమే ఈమాన్. అల్లాహ్(సు.తా.) ఆజ్ఞలను మరియు విధులను పాటించడం ఇస్లాం. దీని ప్రకారం ప్రతి మూ'మిన్ ముస్లిం మరియు ప్రతి ముస్లిం మూ'మిన్. (ఫ'త్హ్ అల్-ఖదీర్).
ఇక ఎవరైతే మూ'మిన్ మరియు ముస్లింల మధ్య వ్యత్యాసం చూపుతారో, వారు అంటారు: 'ఖుర్ఆన్‌లో ఇక్కడఒకేరకమైన జనుల కొరకు మూ'మిన్ మరియు ముస్లిం శబ్దాలు వాడ బడ్డాయి. కాని వీటి మధ్య ఉన్న వ్యత్యాసాన్ని బట్టి ప్రతి మూ'మిన్ ముస్లిం అవుతాడు. కానీ ప్రతి ముస్లిం మూ'మిన్ అవటం అనివార్యం కాదు.' ఇబ్నె కసీ'ర్, (వివరాలకు ము'హమ్మద్ జూనా గఢీ పేజీ, **1478**, మలిక్ ఫహద్ ఖుర్ఆన్ ప్రింటింగ్ కాంపెల్క్స్, మదీనహ్ మునవ్వరహ్).

وَتَرَكْنَا فِيهَآ ءَايَةً لِّلَّذِينَ يَخَافُونَ ٱلْعَذَابَ ٱلْأَلِيمَ ﴿٣٧﴾

37. మరియు బాధాకరమైన శిక్షకు భయపడేవారి కొరకు, మేము అక్కడ ఒక సూచన (ఆయత్)ను వదలిపెట్టాము.[14]

وَفِى مُوسَىٰٓ إِذْ أَرْسَلْنَٰهُ إِلَىٰ فِرْعَوْنَ بِسُلْطَٰنٍ مُّبِينٍ ﴿٣٨﴾

38. ఇక మూసా(గాథ)లో కూడ (ఒక సూచన వుంది) మేము అతనిని ఫిర్'ఔన్ వద్దకు స్పష్టమైన ప్రమాణంతో పంపినపుడు;

فَتَوَلَّىٰ بِرُكْنِهِۦ وَقَالَ سَٰحِرٌ أَوْ مَجْنُونٌ ﴿٣٩﴾

39. అతడు (ఫిర్'ఔన్) తన సభా సదులతో సహా మరలిపోతూ, ఇలా అన్నాడు: "ఇతడు మాంత్రికుడు లేదా పిచ్చివాడు!"

فَأَخَذْنَٰهُ وَجُنُودَهُۥ فَنَبَذْنَٰهُمْ فِى ٱلْيَمِّ وَهُوَ مُلِيمٌ ﴿٤٠﴾

40. కావున మేము అతనిని మరియు అతని సైనికులను పట్టుకొని, వారందరినీ సముద్రంలో ముంచివేశాము మరియు దానికి అతడే నిందితుడు.

وَفِى عَادٍ إِذْ أَرْسَلْنَا عَلَيْهِمُ ٱلرِّيحَ ٱلْعَقِيمَ ﴿٤١﴾

41. ఇక 'ఆద్ జాతివారిలో కూడా (ఒక సూచన వుంది): మేము వారిపై వినాశకరమైన గాలిని పంపినప్పుడు![15]

مَا تَذَرُ مِن شَىْءٍ أَتَتْ عَلَيْهِ إِلَّا جَعَلَتْهُ كَٱلرَّمِيمِ ﴿٤٢﴾

42. అది దేనిపైనయితే వీచిందో, దానిని క్షీణింపజేయకుండా వదలలేదు.[16]

وَفِى ثَمُودَ إِذْ قِيلَ لَهُمْ تَمَتَّعُوا۟ حَتَّىٰ حِينٍ ﴿٤٣﴾

43. మరియు స'మూద్ జాతివారి గాథలో కూడా (ఒక సూచన ఉంది). వారితో: "కొంతకాలం మీరు సుఖసంతోషాలను అనుభవించండి." అని అన్నాము.[17]

فَعَتَوْا۟ عَنْ أَمْرِ رَبِّهِمْ فَأَخَذَتْهُمُ ٱلصَّٰعِقَةُ وَهُمْ يَنظُرُونَ ﴿٤٤﴾

44. అప్పుడు వారు తమ ప్రభువు ఆజ్ఞను ఉపేక్షించారు. కావున వారు చూస్తూ ఉండగానే ఒకపెద్ద పిడుగు వారి మీద విరుచుకు పడింది.[18]

---

14. ఆ సూచన (గుర్తు), అంటే మృత సముద్రం.

15. చూడండి, 7:65.

16. ఆ గాలి ఎనిమిది రోజులు ఏడురాత్రులు వీచింది. చూడండి, 69:7.

17. వారి కోరిక ప్రకారం వారికి ఒక ఆడఒంటె అల్లాహ్ (సు.తా.) తరఫునుండి, ఒక అద్భుత సూచనగా పంపబడితే, వారు దానిని చంపారు. అప్పుడు వారితో: 'ఇక మీరు మూడు రోజులు సుఖసంతోషాలను అనుభవించండి.' అని అనబడింది.

18. 'సా'ఇఖతున్: అంటే ఒకపెద్ద ధ్వని, గర్జన లేక పిడుగు నుండి వచ్చేధ్వనిలాంటిది. ఈ ధ్వని ఆకాశంలోనుండివచ్చింది మరియు భూమిలో భూకంపం కూడా వచ్చింది. చూడండి, 7:73-79.

فَمَا اسْتَطَاعُوا مِن قِيَامٍ وَمَا كَانُوا مُنتَصِرِينَ ﴿٤٥﴾

45. అప్పుడు వారికి లేచి నిలబడే శక్తి కూడా లేకపోయింది మరియు వారు తమను తాము కూడా కాపాడుకోలేక పోయారు.

وَقَوْمَ نُوحٍ مِّن قَبْلُ ۖ إِنَّهُمْ كَانُوا قَوْمًا فَاسِقِينَ ﴿٤٦﴾

46. మరియు దీనికి ముందు నూ'హ్ జాతివారిని కూడా (నాశనంచేశాము). నిశ్చయంగా వారు కూడా అవిధేయులు.

وَالسَّمَاءَ بَنَيْنَاهَا بِأَيْدٍ وَإِنَّا لَمُوسِعُونَ ﴿٤٧﴾

47. మరియు ఆకాశాన్ని మేము (మా) చేతులతో నిర్మించాము. మరియు నిశ్చయంగా మేమే దానిని విస్తరింపజేయగలవారము.

وَالْأَرْضَ فَرَشْنَاهَا فَنِعْمَ الْمَاهِدُونَ ﴿٤٨﴾

48. మరియు భూమిని మేము పరుపుగా చేశాము, మేమే చక్కగా పరిచేవారము!

وَمِن كُلِّ شَيْءٍ خَلَقْنَا زَوْجَيْنِ لَعَلَّكُمْ تَذَكَّرُونَ ﴿٤٩﴾

49. మరియు మేము ప్రతి దానిని జంటలుగా సృష్టించాము, మీరు గ్రహించాలని.[19]

فَفِرُّوا إِلَى اللَّهِ ۖ إِنِّي لَكُم مِّنْهُ نَذِيرٌ مُّبِينٌ ﴿٥٠﴾

50. "కావున మీరు అల్లాహ్ వైపునకు పరుగెత్తండి. నిశ్చయంగా, నేను (ము'హమ్మద్) ఆయన తరఫునుండి మీకు స్పష్టంగా హెచ్చరిక చేసేవాడిని మాత్రమే!

وَلَا تَجْعَلُوا مَعَ اللَّهِ إِلَٰهًا آخَرَ ۖ إِنِّي لَكُم مِّنْهُ نَذِيرٌ مُّبِينٌ ﴿٥١﴾

51. "మరియు మీరు అల్లాహ్‌కు సాటిగా ఇతర దైవాన్ని నిలుపకండి! నిశ్చయంగా, నేను (ము'హమ్మద్) ఆయన తరఫునుండి మీకు స్పష్టంగా హెచ్చరిక చేసేవాడిని మాత్రమే!"

كَذَٰلِكَ مَا أَتَى الَّذِينَ مِن قَبْلِهِم مِّن رَّسُولٍ إِلَّا قَالُوا سَاحِرٌ أَوْ مَجْنُونٌ ﴿٥٢﴾

52. ఇదేవిధంగా, వారికి పూర్వం గడచిన వారివద్దకు ఏ ప్రవక్త వచ్చినా వారు: "ఇతను మాంత్రికుడు లేదా పిచ్చివాడు." అని అనకుండా ఉండలేదు.

أَتَوَاصَوْا بِهِ ۚ بَلْ هُمْ قَوْمٌ طَاغُونَ ﴿٥٣﴾

53. ఏమీ? దీనిని (ఇలా పలుకుటను) వారు ఒకరికొకరు వారసత్వంగా ఇచ్చు కున్నారా? అలాకాదు! అసలు వారు తలబిరుసుతనంతో ప్రవర్తించే జనం!

---

19. అంటే ప్రతి దానిని జంటలుగా సృష్టించాము. ఆడ మగలు, చీకటి వెలుగులు, సూర్య చంద్రులు, తీపి చేదులు, రాత్రింబవళ్ళు, కీడు మేలు, జీవన్మరణాలు, విశ్వాసం అవిశ్వాసం, స్వర్గనరకాలు, జిన్నాతులు మానవులు, మొదలైనవి. వీటన్నింటినీ సృష్టించిన వాడు అల్లాహ్ (సు.తా.). ఆయన (సు.తా.)కు ఎవరూ భాగస్వాములు లేరు. చూడండి, **36:36**.

فَتَوَلَّ عَنْهُمْ فَمَآ أَنتَ بِمَلُومٍ ﴿٥٤﴾

54. కావున నీవు వారినుండి మరలిపో, ఇక నీపై ఎలాంటి నిందలేదు.

وَذَكِّرْ فَإِنَّ ٱلذِّكْرَىٰ تَنفَعُ ٱلْمُؤْمِنِينَ ﴿٥٥﴾

55. మరియు వారిని ఉపదేశిస్తూ వుండు, నిశ్చయంగా ఉపదేశం విశ్వాసులకు ప్రయోజనకరమవుతుంది.

وَمَا خَلَقْتُ ٱلْجِنَّ وَٱلْإِنسَ إِلَّا لِيَعْبُدُونِ ﴿٥٦﴾

56. మరియు నేను జిన్నాతులను మరియు మానవులను సృష్టించింది, కేవలం వారు నన్ను ఆరాధించటానికే!

مَآ أُرِيدُ مِنْهُم مِّن رِّزْقٍ وَمَآ أُرِيدُ أَن يُطْعِمُونِ ﴿٥٧﴾

57. నేను వారినుండి ఎలాంటి జీవనోపాధిని కోరటం లేదు మరియు వారు నాకు ఆహారం పెట్టాలని కూడా కోరటం లేదు.

إِنَّ ٱللَّهَ هُوَ ٱلرَّزَّاقُ ذُو ٱلْقُوَّةِ ٱلْمَتِينُ ﴿٥٨﴾

58. నిశ్చయంగా అల్లాహ్! ఆయన మాత్రమే ఉపాధి ప్రదాత, మహా బలవంతుడు, స్థైర్యం గలవాడు.[20]

فَإِنَّ لِلَّذِينَ ظَلَمُوا۟ ذَنُوبًا مِّثْلَ ذَنُوبِ أَصْحَٰبِهِمْ فَلَا يَسْتَعْجِلُونِ ﴿٥٩﴾

59. కావున నిశ్చయంగా, దుర్మార్గానికి పాల్పడినవారి పాపాలు వారి (పూర్వ) స్నేహితుల పాపాలవంటివే! కావున వారు నా (శిక్ష కొరకు) తొందరపెట్టనవసరం లేదు!

فَوَيْلٌ لِّلَّذِينَ كَفَرُوا۟ مِن يَوْمِهِمُ ٱلَّذِى يُوعَدُونَ ﴿٦٠﴾

60. కావున సత్యతిరస్కారులకు వినాశం గలదు - వారికి వాగ్దానం చేయబడిన - ఆ దినమున!

*****

20. అర్-ర'జ్జాఖు(**18**): ***The All Provider,*** *ఉపాధి ప్రదాత.* The Sustainer, The supplier of the means of subsistence. సర్వపోషకుడు, జీవనోపాధిని ప్రసాదించేవాడు.
అల్‌ఖవియ్యు (**54**): ***The All-Strong,*** *బలాఢ్యుడు.* Owner of Power, మహా బలవంతుడు, బలశాలి. చూడండి, **11:66, 28:26, 42:19**.
అల్-మతీను(**55**): ***The Steadfast,*** *స్థైర్యవంతుడు.* Strongest, Hard, Firm, దృఢమైనవాడు, పటిష్టవంతుడు, నిలకడ, స్థామం గలవాడు, ఇక్కడ ఒకేచోట వచ్చింది. పైవి అల్లాహ్ (సు.తా.) అత్యుత్తమ పేర్లు.

***

52. సూరహ్ అ'త్-'తూర్

سُوْرَةُ الطُّوْرِ

అ'త్-'తూరు: ఒక పర్వతం పేరు. ఈ పదం మొదటి ఆయత్‌లో పేర్కొనబడింది. అది సినాయి ద్వీపకల్పంలో ఉంది. ఆ పర్వతం మీదనే మూసా ('అ.స.)పై తౌరాత్ అవతరింప జేయబడింది. ఈ సూరహ్ ఈ సముదాయంలో 3వది. మధ్య మక్కా కాలంలో అవతరింప జేయబడింది. ఇందులో 49 ఆయతులు ఉన్నాయి.

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ ○

అనంత కరుణామయుడు అపార కరుణాప్రదాత అయిన అల్లాహ్ పేరుతో

وَالطُّوْرِ ۝١

1. తూర్ పర్వతం సాక్షిగా![1]

وَكِتٰبٍ مَّسْطُوْرٍ ۝٢

2. వ్రాయబడిన గ్రంథం సాక్షిగా!

فِيْ رَقٍّ مَّنْشُوْرٍ ۝٣

3. విప్పబడిన చర్మపత్రం మీద.[2]

وَّالْبَيْتِ الْمَعْمُوْرِ ۝٤

4. చిరకాల సందర్శనాలయం సాక్షిగా![3]

وَالسَّقْفِ الْمَرْفُوْعِ ۝٥

5. పైకెత్తబడినకప్పు (అంతరిక్షం) సాక్షిగా![4]

وَالْبَحْرِ الْمَسْجُوْرِ ۝٦

6. ఉప్పొంగే సముద్రం సాక్షిగా![5]

اِنَّ عَذَابَ رَبِّكَ لَوَاقِعٌ ۝٧

7. నిశ్చయంగా, నీ ప్రభువు శిక్ష సంభవించనున్నది.

مَّا لَهٗ مِنْ دَافِعٍ ۝٨

8. దానిని తప్పించేవాడు ఎవ్వడూ లేడు.

يَّوْمَ تَمُوْرُ السَّمَآءُ مَوْرًا ۝٩

9. ఆకాశాలు భయంకరంగా కంపించే రోజు!

1. ఈ 'తూర్ పర్వతం మీదనే మూసా ('అ.స.) అల్లాహ్ (సు.తా.)తో మాట్లాడారు. దీని మరొక పేరు 'తూర్ సినాయి అని కూడా ఉంది.
2. రఖ్ఖిన్: Parchment, అంటే రాతకు అనువయ్యేటట్లు పదునుచేసిన గొర్రెతోలు, చర్మపత్రం, చర్మపత్ర రాతప్రతి.
3. బైతుల్ మ'అమూర్: ఏడవ ఆకాశం మీద ఉన్న ఆలయం అక్కడ దైవదూతలు అల్లాహ్ (సు.తా.) ఆరాధన చేస్తూ ఉంటారు. ప్రతిరోజూ అక్కడికి డెబ్భై వేల దైవదూతలు ఆరాధన కోసం వస్తారు. అయినా వారికి పునరుత్థానదినం వరకూ రెండవసారి దాని దర్శనం చేసే అవకాశం దొరకదు. మ'అమూర్ అంటే నిండిఉన్న ప్రదేశం. కాబట్టి కొందరు వ్యాఖ్యాతలు బైతుల్ మ'అమూర్ అంటే మక్కాలోని కాబా అని, కూడా అంటారు. ఎందుకంటే అదికూడా ఎల్లప్పుడు అక్కడికి ఆరాధనకొరకు వచ్చే ప్రజలతో నిండి ఉంటుంది.
4. చూడండి, 21:32.
5. చూడండి, 81:6.

10. మరియు పర్వతాలు దారుణంగా చలించినప్పుడు!

وَّتَسِيْرُ الْجِبَالُ سَيْرًا ۝١٠

11. అప్పుడు, ఆ రోజు, అసత్యవాదులకు వినాశం ఉంది.

فَوَيْلٌ يَّوْمَئِذٍ لِّلْمُكَذِّبِيْنَ ۝١١

12. ఎవరైతే వృథామాటలలో కాలక్షేపం చేస్తూ ఉంటారో!

الَّذِيْنَ هُمْ فِيْ خَوْضٍ يَّلْعَبُوْنَ ۝١٢

13. వారు నరకాగ్నిలోకి నెట్టుతూ త్రోయబడే రోజు;

يَوْمَ يُدَعُّوْنَ اِلٰى نَارِ جَهَنَّمَ دَعًّا ۝١٣

14. (వారితో ఇలా అనబడుతుంది): "మీరు అసత్యమని నిరాకరిస్తూవుండిన నరకాగ్ని ఇదే!

هٰذِهِ النَّارُ الَّتِيْ كُنْتُمْ بِهَا تُكَذِّبُوْنَ ۝١٤

15. "ఏమీ? ఇది మంత్రజాలమా? లేక దీనిని మీరు చూడలేకపోతున్నారా?

اَفَسِحْرٌ هٰذَآ اَمْ اَنْتُمْ لَا تُبْصِرُوْنَ ۝١٥

16. "ఇందులో మీరు కాలుతూ ఉండండి. దానికి మీరు సహనం వహించినా, సహనం వహించక పోయినా అంతా మీకు సమానమే! నిశ్చయంగా, మీ కర్మలకు తగిన ప్రతిఫలమే మీకు ఇవ్వబడుతున్నది."

اِصْلَوْهَا فَاصْبِرُوْٓا اَوْ لَا تَصْبِرُوْا ۚ سَوَآءٌ عَلَيْكُمْ ۭ
اِنَّمَا تُجْزَوْنَ مَا كُنْتُمْ تَعْمَلُوْنَ ۝١٦

17. నిశ్చయంగా, భయభక్తులు గలవారు స్వర్గవనాలలో సుఖసంతోషాలలో ఉంటారు.

اِنَّ الْمُتَّقِيْنَ فِيْ جَنّٰتٍ وَّنَعِيْمٍ ۝١٧

18. వారి ప్రభువు వారికి ప్రసాదించిన వాటిని హాయిగా అనుభవిస్తూ ఉంటారు. మరియు వారి ప్రభువు వారిని భగభగ మండే నరకాగ్ని శిక్ష నుండి కాపాడాడు.

فٰكِهِيْنَ بِمَآ اٰتٰىهُمْ رَبُّهُمْ ۚ وَوَقٰىهُمْ رَبُّهُمْ عَذَابَ
الْجَحِيْمِ ۝١٨

19. (వారితో ఇలా అనబడుతుంది): "మీరు చేస్తూవుండిన కర్మలకు ఫలితంగా హాయిగా తినండి త్రాగండి!"

كُلُوْا وَاشْرَبُوْا هَنِيْٓـئًا بِمَا كُنْتُمْ تَعْمَلُوْنَ ۝١٩

20. వారు వరుసగా వేయబడిన ఆసనాల మీద, దిండ్లకు ఆనుకొని కూర్చొని ఉంటారు. మరియు మేము అందమైన పెద్దపెద్ద కన్నులుగల సుందరీమణులతో[6] వారి వివాహం చేయిస్తాము.

مُتَّكِـِٔيْنَ عَلٰى سُرُرٍ مَّصْفُوْفَةٍ ۚ وَزَوَّجْنٰهُمْ بِحُوْرٍ عِيْنٍ ۝٢٠

6. హూరున్: కొరకు చూడండి, **56:22, 55:56, 44:54, 38:52, 37:48**.

وَالَّذِينَ آمَنُوا وَاتَّبَعَتْهُمْ ذُرِّيَّتُهُم بِإِيمَانٍ أَلْحَقْنَا
بِهِمْ ذُرِّيَّتَهُمْ وَمَا أَلَتْنَاهُم مِّنْ عَمَلِهِم مِّن شَيْءٍ ۚ
كُلُّ امْرِئٍ بِمَا كَسَبَ رَهِينٌ ﴿٢١﴾

21. మరియు ఎవరైతే విశ్వసిస్తారో మరియు వారి సంతానంవారు విశ్వాసంలో వారిని అనుసరిస్తారో! అలాంటివారిని వారి సంతానంతో (స్వర్గంలో) కలుపుతాము.[7] మరియు వారి కర్మలలో వారికి ఏ మాత్రం నష్టం కలిగించము. ప్రతివ్యక్తి తాను సంపాదించిన దానికి తాకట్టుగా ఉంటాడు.[8]

وَأَمْدَدْنَاهُم بِفَاكِهَةٍ وَلَحْمٍ مِّمَّا يَشْتَهُونَ ﴿٢٢﴾

22. మరియు మేము వారికి, వారు కోరే ఫలాలను మరియు మాంసాన్ని పుష్కలంగా ప్రసాదిస్తాము.

يَتَنَازَعُونَ فِيهَا كَأْسًا لَّا لَغْوٌ فِيهَا وَلَا تَأْثِيمٌ ﴿٢٣﴾

23. అందులో (ఆ స్వర్గంలో) వారు ఒకరి కొకరు (మధు) పాత్ర మార్చుకుంటూ ఉంటారు, దాన్ని (త్రాగటం) వల్ల వారు వ్యర్థపుమాటలు మాట్లాడరు మరియు పాపాలు చేయరు.[9] **(1/8)**

وَيَطُوفُ عَلَيْهِمْ غِلْمَانٌ لَّهُمْ كَأَنَّهُمْ لُؤْلُؤٌ
مَّكْنُونٌ ﴿٢٤﴾

24. * మరియు దాచబడిన ముత్యాల వంటి బాలురు,[10] వారి సేవకొరకు వారి చుట్టు ప్రక్కలలో తిరుగుతూ ఉంటారు.

وَأَقْبَلَ بَعْضُهُمْ عَلَىٰ بَعْضٍ يَتَسَاءَلُونَ ﴿٢٥﴾

25. మరియు వారు ఒకరివైపుకొకరు మరలి పరస్పరం (తమగతించిన జీవితాలను గురించి) మాట్లాడుకుంటూ ఉంటారు.

قَالُوا إِنَّا كُنَّا قَبْلُ فِي أَهْلِنَا مُشْفِقِينَ ﴿٢٦﴾

26. వారు ఇలా అంటారు: ''వాస్తవానికి మనం ఇంతకుపూర్వం మన కుటుంబం వారి మధ్య ఉన్నప్పుడు (అల్లాహ్ శిక్షకు) భయపడుతూ ఉండేవారము.

---

7. దైవప్రవక్త (స'అస) ప్రవచనం: 'మానవుడు మరణిస్తే అతని కర్మలు ఆగిపోతాయి. కాని మూడు విషయాల పుణ్యఫలితం మరణించిన తరువాత కూడా దొరుకుతూ ఉంటుంది. **(1)** 'సదఖహ్ జారియహ్, **(2)** అతడు వదలిన జ్ఞానం దేనితో నైతే ఇతరులు లాభంపొందుతూ ఉంటారో! **(3)** సద్వర్తనులైన సంతానం ఎవరైతే అతని కొరకు ప్రార్థిస్తూ ఉంటారో!' ('స. ముస్లిం).

8. ఇటువంటి ఆయత్ కే చూడండి, **74:38**.

9. చూడండి, **37:47** మరియు **56:19**.

10. చూడండి, **56:17-18**.

فَمَنَّ اللّٰهُ عَلَيْنَا وَوَقٰىنَا عَذَابَ السَّمُوْمِ ﴿٢٧﴾

27. "కావున నిశ్చయంగా, అల్లాహ్ మనమీద కనికరంచూపాడు మరియు మమ్ము దహించేగాలుల శిక్షనుండి కాపాడాడు.[11]

اِنَّا كُنَّا مِنْ قَبْلُ نَدْعُوْهُ ؕ اِنَّهٗ هُوَ الْبَرُّ الرَّحِيْمُ ﴿٢٨﴾

28. "నిశ్చయంగా, మనం ఇంతకు పూర్వం ఆయననే ప్రార్థిస్తూ ఉండేవారము. నిశ్చయంగా, ఆయన మహోపకారి,[12] అపార కరుణాప్రదాత!"

فَذَكِّرْ فَمَآ اَنْتَ بِنِعْمَتِ رَبِّكَ بِكَاهِنٍ وَّلَا مَجْنُوْنٍ ؕ ﴿٢٩﴾

29. కావున (ఓ ప్రవక్తా!) నీవు హితోపదేశం చేస్తూవుండు. నీ ప్రభువు అనుగ్రహం వల్ల నీవు జ్యోతిష్యుడవుకావు మరియు పిచ్చివాడవూ కావు.

اَمْ يَقُوْلُوْنَ شَاعِرٌ نَّتَرَبَّصُ بِهٖ رَيْبَ الْمَنُوْنِ ﴿٣٠﴾

30. లేదా? వారు: "ఇతను ఒక కవి, ఇతని వినాశకాలం కోసం మేము ఎదురు చూస్తున్నాము." అని అంటున్నారా?[13]

قُلْ تَرَبَّصُوْا فَاِنِّىْ مَعَكُمْ مِّنَ الْمُتَرَبِّصِيْنَ ؕ ﴿٣١﴾

31. వారితో ఇలా అను: "మీరు ఎదురు చూస్తూ ఉండండి, నిశ్చయంగా, నేను కూడా మీతోపాటు ఎదురుచూస్తూ ఉంటాను!"

اَمْ تَاْمُرُهُمْ اَحْلَامُهُمْ بِهٰذَآ اَمْ هُمْ قَوْمٌ طَاغُوْنَ ۚ ﴿٣٢﴾

32. ఏమీ? వారి బుద్ధులు వారికి ఇవే ఆజ్ఞాపిస్తున్నాయా? లేక వారు తలబిరుసు తనం గల జనులా?[14]

اَمْ يَقُوْلُوْنَ تَقَوَّلَهٗ ۚ بَلْ لَّا يُؤْمِنُوْنَ ۚ ﴿٣٣﴾

33. ఏమీ? వారు: "ఇతనే, దీనిని (ఈ సందేశాన్ని) కల్పించుకున్నాడు." అని అంటున్నారా? అలాకాదు, వారు అసలు విశ్వసించదలుచుకోలేదు!

---

11. సమూమున్: అతి వేడిగల దహించే గాలి. నరకపు పేర్లలో ఇది కూడా ఒకటి.

12. అల్-బర్రు (79): ***The All-Benign*** to His servants, Gentle, Kind, Most Subtle, కృపాళువు, మహోపకారి, దయామయుడు. ఇది అల్లాహ్ (సు.తా.) అత్యుత్తమ పేర్లలో ఒకటి.

13. రైబున్: అంటే అకస్మాత్తుగా జరిగే సంఘటన. మనూనున్: ఇది మరణపు పేర్లలో ఒకటి. అంటే కాల క్రమంలో సంభవించే ఉపద్రవం లేక దుర్ఘటన.

14. చూడండి, **96:6-7**.

34. వారు సత్యవంతులే అయితే దీని వంటి ఒక వచనాన్ని (రచించి) తెమ్మను.[15]

فَلْيَأْتُوا بِحَدِيثٍ مِّثْلِهِ إِن كَانُوا صَادِقِينَ ﴿٣٤﴾

35. వారు ఏ (సృష్టికర్త) లేకుండానే సృష్టింపబడ్డారా? లేక వారే సృష్టికర్తలా?

أَمْ خُلِقُوا مِنْ غَيْرِ شَيْءٍ أَمْ هُمُ الْخَالِقُونَ ﴿٣٥﴾

36. లేక వారు ఆకాశాలను మరియు భూమిని సృష్టించారా? అలాకాదు, అసలు వారికి విశ్వాసం లేదు.

أَمْ خَلَقُوا السَّمَاوَاتِ وَالْأَرْضَ ۚ بَل لَّا يُوقِنُونَ ﴿٣٦﴾

37. వారి దగ్గర నీ ప్రభువు కోశాగారాలు ఏవైనా ఉన్నాయా? లేక వారు వాటికి అధికారులా?

أَمْ عِندَهُمْ خَزَائِنُ رَبِّكَ أَمْ هُمُ الْمُصَيْطِرُونَ ﴿٣٧﴾

38. వారి దగ్గర నిచ్చెన ఏదైనా ఉందా? దానితోపైకెక్కి వారు(దేవదూతల మాటలు) వినటానికి? అలాఅయితే! వారిలో ఎవడైతే విన్నాడో, అతనిని స్పష్టమైన నిదర్శనాన్ని తెమ్మను.

أَمْ لَهُمْ سُلَّمٌ يَسْتَمِعُونَ فِيهِ ۖ فَلْيَأْتِ مُسْتَمِعُهُم بِسُلْطَانٍ مُّبِينٍ ﴿٣٨﴾

39. ఆయన(అల్లాహ్)కు కూతుళ్ళూ మరియు మీకేమో కుమారులా?[16]

أَمْ لَهُ الْبَنَاتُ وَلَكُمُ الْبَنُونَ ﴿٣٩﴾

40. (ఓ ము'హమ్మద్!) నీవు వారితో ఏమైనా ప్రతిఫలం అడుగుతున్నావా? వారు ఋణభారంతో అణిగిపోవటానికి?

أَمْ تَسْأَلُهُمْ أَجْرًا فَهُم مِّن مَّغْرَمٍ مُّثْقَلُونَ ﴿٤٠﴾

41. లేక వారి దగ్గర అగోచర విషయపు జ్ఞానముందా? వారు దానిని వ్రాసిపెట్టారా?[17]

أَمْ عِندَهُمُ الْغَيْبُ فَهُمْ يَكْتُبُونَ ﴿٤١﴾

42. లేక వారేదైనా పన్నాగం పన్నదలచారా? కాని ఎవరైతే సత్యాన్ని తిరస్కరిస్తారో, వారే పన్నాగానికి గురి అవుతారు.[18]

أَمْ يُرِيدُونَ كَيْدًا ۖ فَالَّذِينَ كَفَرُوا هُمُ الْمَكِيدُونَ ﴿٤٢﴾

43. లేక వారికి అల్లాహ్ గాకుండా మరొక ఆరాధ్యదేవుడు ఉన్నాడా? వారు కల్పించే భాగస్వాములకు అల్లాహ్ అతీతుడు.

أَمْ لَهُمْ إِلَٰهٌ غَيْرُ اللَّهِ ۚ سُبْحَانَ اللَّهِ عَمَّا يُشْرِكُونَ ﴿٤٣﴾

---

15. చూడండి, **17:88.**
16. చూడండి, **16:57-59.**
17. చూడండి, **68:47.**
18. చూడండి, **35:43.**

وَإِن يَرَوْا كِسْفًا مِّنَ السَّمَآءِ سَاقِطًا يَقُولُوا سَحَابٌ مَّرْكُومٌ ﴿٤٤﴾

44. ఒకవేళ వారు ఆకాశపు ఒక తునకను రాలిపడటం చూసినా: "ఇవి దట్టమైన మేఘాలు!" అని అనేవారు.

فَذَرْهُمْ حَتَّىٰ يُلَاقُوا يَوْمَهُمُ الَّذِي فِيهِ يُصْعَقُونَ ﴿٤٥﴾

45. కావున వారు తమ (తీర్పు) దినాన్ని దర్శించే వరకు వారిని వదిలిపెట్టు. అప్పుడు వారు భీతితో మూర్ఛపోయి పడిపోతారు.

يَوْمَ لَا يُغْنِي عَنْهُمْ كَيْدُهُمْ شَيْئًا وَلَا هُمْ يُنصَرُونَ ﴿٤٦﴾

46. ఆ రోజు వారి పన్నాగం వారికి ఏ మాత్రం పనికిరాదు. మరియు వారికి ఎలాంటి సహాయం కూడా లభించదు.

وَإِنَّ لِلَّذِينَ ظَلَمُوا عَذَابًا دُونَ ذَٰلِكَ وَلَٰكِنَّ أَكْثَرَهُمْ لَا يَعْلَمُونَ ﴿٤٧﴾

47. మరియు నిశ్చయంగా, దుర్మార్గానికి పాల్పడిన వారికి, ఇదే గాక మరొక శిక్షకూడా ఉంది,[19] కాని వారిలో చాలా మందికి అది తెలియదు.

وَاصْبِرْ لِحُكْمِ رَبِّكَ فَإِنَّكَ بِأَعْيُنِنَا وَسَبِّحْ بِحَمْدِ رَبِّكَ حِينَ تَقُومُ ﴿٤٨﴾

48. కావున (ఓ ము'హమ్మద్!) నీవు, నీ ప్రభువు ఆజ్ఞ వచ్చేవరకు సహనంవహించు. నిశ్చయంగా, నీవు మా దృష్టిలో ఉన్నావు. మరియు నీవు నిద్రనుండి లేచినపుడు నీ ప్రభువు పవిత్రతను కొనియాడు, ఆయన స్తోత్రం చెయ్యి.

وَمِنَ اللَّيْلِ فَسَبِّحْهُ وَإِدْبَارَ النُّجُومِ ﴿٤٩﴾

49. మరియు రాత్రివేళలో కూడా ఆయన పవిత్రతను కొనియాడు.[20] మరియు నక్షత్రాలు అస్తమించేవేళలోకూడాను![21]

*****

19. ఇటువంటి ఆయత్‌కై చూడండి, 32:21.

20. అంటే తహజ్జుద్ నమా'జ్. దైవప్రవక్త ('స'అస) ఎల్లప్పుడూ తహజ్జుద్ నమాజ్ చేసేవారు.

21. అంటే ఫజ్ర్ నమా'జ్ వేళ చేసే సున్నత్‌లు. దైవప్రవక్త ('స'అస) ప్రవచనం: 'ఫజ్ర్ యొక్క రెండు సున్నతులు ఈ లోకం మరియు దానిలో ఉన్నవాటన్నింటికంటే గొప్పవి.' ('స'హీ'హ్ బు'ఖారీ, 'స'హీ'హ్ ముస్లిం).

53. సూరహ్ అన్-నజ్మ్

سُورَةُ النَّجْمِ

అన్-నజ్ము: నక్షత్రం. మొదటి ఆయత్‌లోనే ఈ పదం ఉంది. మక్కా సూరాహ్‌ల ఈ సమూహంలో ఇది 4వది. ఇది మొదటి మక్కా కాలపు సూరహ్, బహుశా సూరహ్ అల్ ఇ'ఖ్లా'స్ (112) తరువాత అవతరింపజేయబడింది. ఇందులో 62 ఆయతులు ఉన్నాయి. ఇందులో అల్లాహ్ (సు.తా.) ఏకత్వపు ప్రాముఖ్యత వివరించబడింది. ఇది దైవప్రవక్త ('స'అస) సత్యతిరస్కారుల ముందు చదివిన మొదటి సూరహ్. దీని పఠనం ముగించిన తరువాత అతను ('స'అస) సజ్దా చేశారు. అతని('స'అస)తో బాటు అందరూ సజ్దా చేశారు. ఒక్క ఉమయ్య బిన్ 'ఖలఫ్ తప్ప. అతడు తన చేతిలోకి మట్టి తీసుకొని దానిపై సజ్దా చేశాడు. కాబట్టి అతను సత్యతిరస్కారిగానే మరణించాడు. ('స'హీ'హ్ బు'ఖారీ). కొందరు ఇతడు 'ఉత్బాబిన్ రబీ'అ అంటారు. (ఇబ్నె కసీ'ర్).

'జైద్ బిన్-సా'బిత్ (ర'ది.'అ.) కథనం: 'నేను దైవప్రవక్త ('స'అస) ముందు ఈ సూరహ్ చదివాను. అతనప్పుడు సజ్దా చేయలేదు,' ('స'హీ'హ్ బు'ఖారీ). దీని ద్వారా తెలిసేది ఏమిటంటే సజ్దా చేయటం అభిలషణీయం (ముస్త'హబ్), ఫ'ర్ద్ కాదు. ఒకవేళ సజ్దా చేయక పోయినా ఫర్వాలేదు!

بِسْمِ اللَّهِ الرَّحْمَٰنِ الرَّحِيمِ

అనంత కరుణామయుడు అపార కరుణాప్రదాత అయిన అల్లాహ్ పేరుతో

وَالنَّجْمِ إِذَا هَوَىٰ ﴿١﴾

1. అస్తమించే నక్షత్రం సాక్షిగా![1]

مَا ضَلَّ صَاحِبُكُمْ وَمَا غَوَىٰ ﴿٢﴾

2. మీ సహచరుడు (ము'హమ్మద్), మార్గభ్రష్టుడు కాలేదు మరియు తప్పుదారిలోనూ లేడు.[2]

وَمَا يَنطِقُ عَنِ الْهَوَىٰ ﴿٣﴾

3. మరియు అతను తన మనోవాంఛలను అనుసరించి కూడా మాట్లాడడు.

إِنْ هُوَ إِلَّا وَحْيٌ يُوحَىٰ ﴿٤﴾

4. అది (అతను పలుకుతున్నది), అతనిపై అవతరింపజేయబడిన దివ్యజ్ఞానం (వ'హీ) మాత్రమే.

عَلَّمَهُ شَدِيدُ الْقُوَىٰ ﴿٥﴾

5. అది అతనికి మహా బలవంతుడు (జిబ్రీల్) నేర్పాడు.

1. లేక 'రాలిపోయే నక్షత్రం...' అని కొందరు వ్యాఖ్యాతల అభిప్రాయం.
2. చూడండి, 7:184. మా 'గవా: తప్పు దారిలోనూ లేడు, పెడదారి పట్టలేదు.

ذُو مِرَّةٍ فَاسْتَوَىٰ ﴿٦﴾

6. అతను శక్తిసామర్థ్యాలు గలవాడు,[3] తన వాస్తవరూపంలో ప్రత్యక్షమయినప్పుడు;

وَهُوَ بِالْأُفُقِ الْأَعْلَىٰ ﴿٧﴾

7. అతను ఎత్తైన దిఙ్మండలంలో (దిక్చక్రంలో) కనిపించాడు.[4]

ثُمَّ دَنَا فَتَدَلَّىٰ ﴿٨﴾

8. తరువాత సమీపించాడు, మరింత క్రిందికి దిగివచ్చాడు.

فَكَانَ قَابَ قَوْسَيْنِ أَوْ أَدْنَىٰ ﴿٩﴾

9. అప్పుడు అతను రెండు ధనస్సుల దూరంలోనో లేక అంతకంటే తక్కువ దూరంలోనో ఉన్నాడు.

فَأَوْحَىٰ إِلَىٰ عَبْدِهِ مَا أَوْحَىٰ ﴿١٠﴾

10. అప్పుడు అతను (జిబ్రీల్), ఆయన (అల్లాహ్) దాసునిపై అవతరింపజేయవలసిన, దానిని (వ'హీని) అవతరింపజేశాడు.

مَا كَذَبَ الْفُؤَادُ مَا رَأَىٰ ﴿١١﴾

11. అతను (ప్రవక్త) చూసిన దానిని, అతని హృదయం అబద్ధమని అనలేదు.

أَفَتُمَارُونَهُ عَلَىٰ مَا يَرَىٰ ﴿١٢﴾

12. అయితే మీరు, అతను (కళ్ళారా) చూసిన దానిని గురించి (అతనితో) వాదులాడుతారా?

وَلَقَدْ رَآهُ نَزْلَةً أُخْرَىٰ ﴿١٣﴾

13. మరియు వాస్తవానికి అతను (ప్రవక్త) అతనిని (జిబ్రీల్‌ను) మరొకసారి (ప్రత్యక్షంగా) అవతరించినప్పుడు చూశాడు.

عِندَ سِدْرَةِ الْمُنتَهَىٰ ﴿١٤﴾

14. (సప్తాకాశంలో) చివరి హద్దులోనున్న రేగుచెట్టు (సిద్‌రతుల్ మున్‌తహా) దగ్గర.[5]

---

3. శారీరక శక్తి గలవాడు.

4. చూడండి, **81:23**, 'స'హీ'హ్ 'హదీస్'ల ప్రకారం దైవప్రవక్త ('స'అస), రెండుసార్లు దైవదూత జిబ్రీల్('అ.స.)ను అతని నిజరూపంలో చూశారు. మొదటిసారి ఫ'త్‌రతుల్ వ'హీ తరువాత. చూడండి, సూరహ్ అల్-ముద్దస్సి'ర్ (**74**) మరియు రెండవ సారి మే'రాజ్ రాత్రిలో ఏడవఆకాశపు చివరిహద్దులోనున్న రేగుచెట్టు (సిద్‌రతుల్ మున్‌తహా) దగ్గర. ఎవరు కూడా ఆ హద్దును దాటిపోలేరు. చూడండి, ఈ సూరహ్ **53:13-18** ఆయత్‌లు.

5. అంటే మే'రాజ్ రాత్రిలో ఏడవ ఆకాశపు చివరి హద్దులోనున్న రేగుచెట్టు (సిద్‌రతుల్ మున్‌తహా) దగ్గర దైవప్రవక్త ('స'అస) జిబ్రీల్ ('అ.స.)ను అతని నిజరూపంలో రెండవసారి

عِنۡدَهَا جَنَّةُ الۡمَاۡوٰىؕ ﴿١٥﴾

15. అక్కడికి దగ్గరలోనే జన్నతుల్ మఅ్'వా ఉంది.[6]

اِذۡ يَغۡشَى السِّدۡرَةَ مَا يَغۡشٰىۙ ﴿١٦﴾

16. అప్పుడు ఆ సిద్‌రహ్ వృక్షాన్ని కప్పేది కప్పేసినప్పుడు![7]

مَا زَاغَ الۡبَصَرُ وَمَا طَغٰى ﴿١٧﴾

17. అతని (ప్రవక్త) దృష్టి తప్పిపోనూ లేదు మరియు హద్దులుదాటి కూడా పోలేదు.

لَقَدۡ رَاٰى مِنۡ اٰيٰتِ رَبِّهِ الۡكُبۡرٰى ﴿١٨﴾

18. వాస్తవంగా, అతను (ము'హమ్మద్) తన ప్రభువు యొక్క గొప్పగొప్ప సూచనలను (ఆయాత్‌లను) చూశాడు.[8]

اَفَرَءَيۡتُمُ اللّٰتَ وَالۡعُزّٰىۙ ﴿١٩﴾

19. మీరు, అల్ లాత్ మరియు అల్ 'ఉ'జ్జాలను గురించి ఆలోచించారా?[9]

وَمَنٰوةَ الثَّالِثَةَ الۡاُخۡرٰى ﴿٢٠﴾

20. మరియు మూడవదీ చివరిది అయిన మనాత్‌ను (గురించి కూడా)?[10]

చూశారు. ఏ దైవదూత కూడా ఆ 'సిద్‌రతుల్ మున్‌తహా కంటే ముందుకు పోలేదు. దైవదూత ('అలైహిమ్. స.)లకు అల్లాహ్ (సు.తా.) ఆజ్ఞలు లభించేది అక్కడే.

6. దీనిని జన్నతుల్‌మఅ్'వా అనటానికి కారణం. ఇది ఒకప్పటి ఆదమ్('అ.స.) యొక్క నివాసస్థలం. ఆత్మలన్నీ అక్కడికేపోయి చేరుతాయని కొందరంటారు.(ఫ'త్‌'హ్ అల్ ఖదీర్).

7.మే'రాజ్ రాత్రిలో దైవప్రవక్త('స'అస) అక్కడికి చేరుకున్నప్పుడు బంగారు పక్షులు దాని చుట్టూ ఎగురుతూ ఉంటాయి. దైవదూతల నీడలు దానిపై పడుతూ ఉంటాయి. అల్లాహ్ (సు.తా.) యొక్క జ్యోతి అక్కడ ఉంటుంది, (ఇబ్నె కసీ'ర్ మరియు ఇతరులు). అక్కడ దైవప్రవక్త('స'అస)కు మూడు విషయాలు ప్రసాదించబడ్డాయి. (1) ఐదుపూటల నమా'జ్‌లు, (2) సూరహ్ బఖరహ్ చివరి ఆయతులు మరియు (3) షిర్క్‌కు దూరంగా ఉండే ముస్లింను క్షమిస్తాననే వాగ్దానం. ('స'హీ'హ్ ముస్లిం).

8. ఆ సూచనలు, జిబ్రీల్('అ.స.)ను నిజరూపంలో చూసింది. సిద్‌రతుల్ మున్‌తహాను చూసింది. మరియు ఇతర విషయాలను చూసింది. అవి 'హదీస్'లలో పేర్కొనబడ్డాయి. వివరాలకు చూడండి, 17:1 మరియు 7:187-188.

9. రఅ్'య్‌తుమ్: అంటే అసలు అర్థం: 'చూశారా?' అని. కాని ఇక్కడ దాని అర్థం 'ఆలోచించారా?' లేక 'గమనించారా?' ఖుర్ఆన్‌లో ఈ పదం ఈ అర్థంలో చాలాసార్లు ఉపయోగించబడింది. ఇతర అర్థాలు యోచించు, అనుకొను, భావించు, తలచు, అభిప్రాయపడు, మొదలైనవి.

10. అంటే వారి శక్తి ఏమిటీ? అవి మీ కేమైనా మేలు గానీ, కీడు గానీ చేయగలవా? ఏమైనా సృష్టించగలవా? అవి తమకు తామే సహాయం చేసుకోలేవు మరి మీకెలా సహాయం చేయగలవు. ఇక్కడ ఆ కాలపు కేవలం మూడు విగ్రహాల పేర్లే పేర్కొనబడ్డాయి.

أَلَكُمُ الذَّكَرُ وَلَهُ الْأُنثَىٰ ﴿٢١﴾

21. మీ కొరకైతే కుమారులు మరియు ఆయన కొరకు కుమార్తెలా?[11]

تِلْكَ إِذًا قِسْمَةٌ ضِيزَىٰ ﴿٢٢﴾

22. ఇది అన్యాయమైన విభజన కాదా!

إِنْ هِيَ إِلَّا أَسْمَاءٌ سَمَّيْتُمُوهَا أَنتُمْ وَآبَاؤُكُم مَّا أَنزَلَ اللَّهُ بِهَا مِن سُلْطَانٍ ۚ إِن يَتَّبِعُونَ إِلَّا الظَّنَّ وَمَا تَهْوَى الْأَنفُسُ ۖ وَلَقَدْ جَاءَهُم مِّن رَّبِّهِمُ الْهُدَىٰ ﴿٢٣﴾

23. ఇవన్నీ మీరు మరియు మీ తండ్రి తాతలు పెట్టిన పేర్లు మాత్రమే, అల్లాహ్ వీటిని గురించి ఎట్టి ప్రమాణం అవతరింపజేయలేదు.[12] వారు, కేవలం తమ ఊహాగానాలను మరియు తమ ఆత్మలు కోరే మనోవాంఛలను మాత్రమే అనుసరిస్తున్నారు.[13] వాస్తవానికి వారి ప్రభువు తరఫునుండి వారి వద్దకు మార్గదర్శకత్వం కూడా వచ్చిఉన్నది!

أَمْ لِلْإِنسَانِ مَا تَمَنَّىٰ ﴿٢٤﴾

24. ఏమిటి? మానవునికి తాను కోరినదంతా లభిస్తుందా?

فَلِلَّهِ الْآخِرَةُ وَالْأُولَىٰ ﴿٢٥﴾

25. వాస్తవానికి, అంతిమం (పరలోకం) మరియు ప్రథమం (ఇహలోకం) అన్నీ అల్లాహ్ కే చెందినవి. **(1/4)**

وَكَم مِّن مَّلَكٍ فِي السَّمَاوَاتِ لَا تُغْنِي شَفَاعَتُهُمْ شَيْئًا إِلَّا مِن بَعْدِ أَن يَأْذَنَ اللَّهُ لِمَن يَشَاءُ وَيَرْضَىٰ ﴿٢٦﴾

26. * మరియు ఆకాశాలలో ఎందరో దేవదూతలు ఉన్నారు. కాని వారి సిఫారసు ఏ మాత్రం పనికిరాదు; అల్లాహ్ ఎవరి పట్లనైతే ప్రసన్నుడై, తన ఇష్టంతో వారికి అనుమతిస్తేనే తప్ప![14]

إِنَّ الَّذِينَ لَا يُؤْمِنُونَ بِالْآخِرَةِ لَيُسَمُّونَ الْمَلَائِكَةَ تَسْمِيَةَ الْأُنثَىٰ ﴿٢٧﴾

27. నిశ్చయంగా, ఎవరైతే పరలోక జీవితాన్ని విశ్వసించరో! వారే దేవదూతలను స్త్రీల పేర్లతో పిలుస్తారు;

---

11. ఆడపిల్లలంటే ఆ కాలపు 'అరబ్బులలో ఉన్న అసహ్యానికి చూడండి, **16:57-59, 62**.
12. చూడండి, **12:40**.
13. మనోవాంఛలు అంటే, ఆ దేవతలు తమ కొరకు అల్లాహ్ (సు.తా.) దగ్గర సిఫారసు చేస్తారని భావించటం.
14. అల్లాహ్ (సు.తా.)కు అతి సమీపంగా ఉండే దైవదూత ('అ.స.)లకు కూడా కేవలం వారి కోసమే సిఫారసు చేసే హక్కు ఉంటుంది, ఎవరి కొరకైతే అల్లాహ్ (సు.తా.) సిఫారసు చేయటానికి అనుమతినిస్తాడో! వివరాలకు చూడండి, **10:3** మరియు **10:18**.

وَمَا لَهُمْ بِهٖ مِنْ عِلْمٍ ۭ اِنْ يَّتَّبِعُوْنَ اِلَّا الظَّنَّ ۚ وَاِنَّ الظَّنَّ لَا يُغْنِيْ مِنَ الْحَقِّ شَيْـًٔا ﴿٢٨﴾

28. ఈ విషయం గురించి వారికి ఎలాంటి జ్ఞానంలేదు. వారు కేవలం తమ ఊహలనే అనుసరిస్తున్నారు. కాని వాస్తవానికి, ఊహ సత్యానికి ఏమాత్రం బదులు కాజాలదు.

فَاَعْرِضْ عَنْ مَّنْ تَوَلّٰى ۙ عَنْ ذِكْرِنَا وَلَمْ يُرِدْ اِلَّا الْحَيٰوةَ الدُّنْيَا ﴿٢٩﴾

29. కావున, మా హితబోధ (ఖుర్ఆన్) నుండి ముఖం త్రిప్పుకొని ఇహలోక జీవితం తప్ప మరేమీ కోరని వ్యక్తిని నీవు పట్టించుకోకు.

ذٰلِكَ مَبْلَغُهُمْ مِّنَ الْعِلْمِ ۭ اِنَّ رَبَّكَ هُوَ اَعْلَمُ بِمَنْ ضَلَّ عَنْ سَبِيْلِهٖ ۙ وَهُوَ اَعْلَمُ بِمَنِ اهْتَدٰى ﴿٣٠﴾

30. ఇదే వారి జ్ఞానపరిధి. నిశ్చయంగా, నీ ప్రభువుకు, ఆయన మార్గంనుండి ఎవడు తప్పిపోయాడో తెలుసు. మరియు ఎవడు సన్మార్గంలో ఉన్నాడో కూడా, ఆయనకు బాగా తెలుసు.

وَلِلّٰهِ مَا فِي السَّمٰوٰتِ وَمَا فِي الْاَرْضِ ۙ لِيَجْزِيَ الَّذِيْنَ اَسَاۗءُوْا بِمَا عَمِلُوْا وَيَجْزِيَ الَّذِيْنَ اَحْسَنُوْا بِالْحُسْنٰى ﴿٣١﴾

31. మరియు ఆకాశాలలో నున్నది మరియు భూమిలో నున్నది. అంతా అల్లాహ్‌కే చెందుతుంది - దుష్టులకు వారి కర్మలకు తగిన ప్రతిఫలం ఇవ్వటానికి మరియు సత్కార్యాలు చేసిన వారికి మంచి ప్రతిఫలం ఇవ్వటానికి.[15]

اَلَّذِيْنَ يَجْتَنِبُوْنَ كَبٰۗىِٕرَ الْاِثْمِ وَالْفَوَاحِشَ اِلَّا اللَّمَمَ ۭ اِنَّ رَبَّكَ وَاسِعُ الْمَغْفِرَةِ ۭ هُوَ اَعْلَمُ بِكُمْ اِذْ اَنْشَاَكُمْ مِّنَ الْاَرْضِ وَاِذْ اَنْتُمْ اَجِنَّةٌ فِيْ بُطُوْنِ اُمَّهٰتِكُمْ ۚ فَلَا تُزَكُّوْٓا اَنْفُسَكُمْ ۭ هُوَ اَعْلَمُ بِمَنِ اتَّقٰى ﴿٣٢﴾

32. ఎవరైతే చిన్నచిన్న తప్పులు తప్ప, పెద్ద పాపాల నుండి[16] మరియు అసహ్యాకరమైన పనుల నుండి దూరంగా ఉంటారో వారికొరకు, నిశ్చయంగా, నీ ప్రభువు క్షమాపణ పరిధి చాలా విశాలమైనది. మిమ్మల్ని మట్టినుండి సృష్టించినప్పటినుండి మరియు మీరు మీ తల్లుల గర్భాలలో పిండాలుగా[17] ఉన్నప్పటి

---

15. సత్కార్యాలకు ఎన్నోరెట్లు ప్రతిఫలమివ్వబడుతుంది. కాని పాపాలకు మాత్రం సమాన శిక్షయే విధించబడుతుంది. చూడండి, **6:160**.

16. పెద్దపాపాల వివరణ విషయంలో విద్వాంసుల మధ్య భేదాభిప్రాయాలున్నాయి. చాలా మంది విద్వాంసుల దృష్టిలో నరకశిక్ష సూచించబడిన పాపాలు పెద్దవి లేక ఖుర్ఆన్ మరియు 'హదీస్'లలో గట్టిగా వారించబడినవి కూడా! అలాగే చిన్న పాపాలు మళ్ళీమళ్ళీ చేయటం కూడా పెద్ద పాపమే.
ఫవా'హిషున్, ఫా'హిషతున్ యొక్క బహువచనం. అంటే సిగ్గుమాలిన పనులు ఉదా: 'జినా మరియు లువా'తత్. ఎవరైతే పెద్ద పాపాల నుండి మరియు అసహ్యాకరమైన పనుల నుండి దూరంగా ఉంటారో వారికి క్షమాభిక్ష దొరకవచ్చు అని ఈ ఆయత్‌లో చెప్పబడింది.

17. అజిన్నతున్ జనీనున్ యొక్క బహువచనం అంటే తల్లిగర్భంలో ఉండే పిండం. అది ఇతరులకు కనిపించదు కనుక దాన్ని ఆ విధంగా అంటారు.

నుండి కూడా, ఆయనకు మీ గురించి బాగా తెలుసు. కావున మీరు మీ పవిత్రతను గురించి (గొప్పలు) చెప్పుకోకండి.[18] ఎవడు భయభక్తులు గలవాడో ఆయనకు బాగా తెలుసు.

أَفَرَءَيْتَ ٱلَّذِى تَوَلَّىٰ ﴿٣٣﴾

33. నీవు (ఇస్లాం నుండి) మరలిపోయే వాడిని చూశావా?

وَأَعْطَىٰ قَلِيلًا وَأَكْدَىٰٓ ﴿٣٤﴾

34. మరియు (అల్లాహ్ మార్గంలో) కొంత మాత్రమే ఇచ్చి, చేయి ఆపుకునే వాడిని?

أَعِندَهُۥ عِلْمُ ٱلْغَيْبِ فَهُوَ يَرَىٰٓ ﴿٣٥﴾

35. అతని వద్ద అగోచర జ్ఞానముందా? అతడు (స్పష్టంగా) చూడటానికి?

أَمْ لَمْ يُنَبَّأْ بِمَا فِى صُحُفِ مُوسَىٰ ﴿٣٦﴾

36. లేక, మూసా గ్రంథంలో నున్న విషయాలు అతనికి తెలుపబడలేదా?

وَإِبْرَٰهِيمَ ٱلَّذِى وَفَّىٰٓ ﴿٣٧﴾

37. మరియు తన బాధ్యతను నెరవేర్చిన ఇబ్రాహీమ్ విషయము;[19]

أَلَّا تَزِرُ وَازِرَةٌ وِزْرَ أُخْرَىٰ ﴿٣٨﴾

38. మరియు (పాపాల) భారం మోసే వాడెవడూ ఇతరుల (పాపాల) భారం మోయడని;[20]

وَأَن لَّيْسَ لِلْإِنسَٰنِ إِلَّا مَا سَعَىٰ ﴿٣٩﴾

39. మరియు మానవునికి తాను చేసిన దాని ఫలితం తప్ప మరొకటి లభించదని;[21]

---

18. చూడండి, **4:49**.

19. చూడండి, **2:124**.

20. ఈ ఆయత్ ఖుర్ఆన్‌లో ఐదుసార్లు వచ్చింది. **6:164, 17:15, 35:18, 39:7** మరియు ఇక్కడ. ఈ సూరహ్‌లో ఖుర్ఆన్ అవతరణలో మొట్ట మొదటి సారి వచ్చింది. ఇది క్రైస్తవుల 'మూలపాపం' అనే సిద్ధాంతాన్ని ఖండిస్తోంది. రెండవది: 'ఒకని పాపభారాన్ని ఒక ప్రవక్త ('అ.స.) లేక సన్యాసి భరిస్తాడు.' అనే సిద్ధాంతాన్ని కూడా ఖండిస్తోంది. ఉదా: క్రైస్తవుల: 'దైవప్రవక్త 'ఈసా ('అ.స.) మానవజాతి పాపాలను భరిస్తాడు.' అనే సిద్ధాంతం.

21. దైవప్రవక్త('స'అస) ప్రవచనం: 'కర్మల ఫలితాలు, వాటి కర్తల ఉద్దేశాలను బట్టి నిర్ణయించబడతాయి. ప్రతివాడు తాను బుద్ధిపూర్వకంగా చేసిన దాని ఫలితమే పొందుతాడు.' (బు'ఖారీ, ముస్లిం, తిర్మిజీ', అబూ దావూద్, నసాయి', ఇబ్నె మాజా, ఇబ్నె 'హంబల్ మరియు ఇతరులు). ఆమాల్ అంటే కర్మలు మంచివి గానీ, చెడ్డవీ గానీ. చేయడమే గాక పలకడం గూడా లెక్కించబడుతుంది. ఒక పని, చేయటమే గాక, బుద్ధిపూర్వకంగా ఒక పని

وَأَنَّ سَعْيَهُۥ سَوْفَ يُرَىٰ ﴿٤٠﴾

40. మరియు నిశ్చయంగా, అతనికి తన కృషి ఫలితమే చూపబడుతుందని;

ثُمَّ يُجْزَىٰهُ ٱلْجَزَآءَ ٱلْأَوْفَىٰ ﴿٤١﴾

41. అప్పుడు అతనికి తన కృషికి పూర్తి ప్రతిఫలం ఇవ్వబడుతుందని;

وَأَنَّ إِلَىٰ رَبِّكَ ٱلْمُنتَهَىٰ ﴿٤٢﴾

42. మరియు నిశ్చయంగా, నీ ప్రభువు వద్దనే (ప్రతిదాని) ముగింపు ఉన్నదని;

وَأَنَّهُۥ هُوَ أَضْحَكَ وَأَبْكَىٰ ﴿٤٣﴾

43. మరియు నిశ్చయంగా, ఆయనే నిన్ను నవ్విస్తున్నాడు మరియు ఏడ్పిస్తున్నాడని;

وَأَنَّهُۥ هُوَ أَمَاتَ وَأَحْيَا ﴿٤٤﴾

44. మరియు నిశ్చయంగా, ఆయనే మరణింపజేసేవాడు మరియు జీవితాన్ని ప్రసాదించేవాడని;

وَأَنَّهُۥ خَلَقَ ٱلزَّوْجَيْنِ ٱلذَّكَرَ وَٱلْأُنثَىٰ ﴿٤٥﴾

45. మరియు నిశ్చయంగా, మగ ఆడ జంటలను సృష్టించిన వాడు ఆయనేనని -

مِن نُّطْفَةٍ إِذَا تُمْنَىٰ ﴿٤٦﴾

46. విసర్జింపబడిన, వీర్య బిందువు నుండి.

وَأَنَّ عَلَيْهِ ٱلنَّشْأَةَ ٱلْأُخْرَىٰ ﴿٤٧﴾

47. మరియు నిశ్చయంగా, దానికి మరొక జీవితాన్ని (పునరుత్థానం) ప్రసాదించడం ఆయన(అల్లాహ్)కే చెందినదని;

وَأَنَّهُۥ هُوَ أَغْنَىٰ وَأَقْنَىٰ ﴿٤٨﴾

48. మరియు నిశ్చయంగా, ఆయనే సంపన్నునిగా చేసేవాడు మరియు తృప్తి నిచ్చువాడని;

وَأَنَّهُۥ هُوَ رَبُّ ٱلشِّعْرَىٰ ﴿٤٩﴾

49. మరియు నిశ్చయంగా ఆయనే అగ్ని[22] నక్షత్రానికి ప్రభువని;

చేయకుండా ఉండటం కూడా కర్మగానే లెక్కింపబడుతుంది. అది మంచిపని గానీ లేక చెడ్డ పని గానీ. అదే విధంగా నమ్మకాలను, విశ్వాసాలను ప్రకటించటం కూడా, అవి మూఢనమ్మకాలు గానీ లేదా సత్య విశ్వాసాలు గానీ లెక్కింపబడతాయి. అంటే మానవుడు చేసే ప్రతి పని, పలికే ప్రతిమాట లెక్కింపబడుతుందన్న మాట.

22. అష్-షి'అరా: Sirius, అగ్ని నక్షత్రం. ఇది ఆకాశంలో దేదీప్యమానంగా వెలుగుతూ ఉంటుంది. ముష్రిక్ 'అరబ్బులు దీన్ని పూజించేవారు.

وَأَنَّهُۥٓ أَهْلَكَ عَادًا ٱلْأُولَىٰ ۝٥٠

50. మరియు నిశ్చయంగా, ఆయనే తొలి 'ఆద్ జాతిని నాశనం చేసినవాడని;[23]

وَثَمُودَا۟ فَمَآ أَبْقَىٰ ۝٥١

51. మరియు స'మూద్ జాతిని; ఒక్కడూ కూడా లేకుండా రూపుమాపాడని.[24]

وَقَوْمَ نُوحٍ مِّن قَبْلُ ۖ إِنَّهُمْ كَانُوا۟ هُمْ أَظْلَمَ وَأَطْغَىٰ ۝٥٢

52.మరియు అంతకు పూర్వం నూ'హ్ జాతివారిని. నిశ్చయంగా, వారు పరమ దుర్మార్గులు మరియు తలబిరుసులు.

وَٱلْمُؤْتَفِكَةَ أَهْوَىٰ ۝٥٣

53.మరియు ఆయనే తలక్రిందులైన నగరాలను నాశనం చేశాడు.[25]

فَغَشَّىٰهَا مَا غَشَّىٰ ۝٥٤

54. తరువాత వాటిని క్రమ్ముకొనవలసింది (రాళ్ళ వర్షం) క్రమ్ముకున్నది.

فَبِأَىِّ ءَالَآءِ رَبِّكَ تَتَمَارَىٰ ۝٥٥

55. అయితే (ఓ మానవుడా!) నీ ప్రభువు యొక్క ఏ యే అనుగ్రహాలను గురించి నీవు అనుమానంలో పడిఉంటావు?[26]

هَـٰذَا نَذِيرٌ مِّنَ ٱلنُّذُرِ ٱلْأُولَىٰٓ ۝٥٦

56. ఇదివరకు వచ్చిన హెచ్చరిక చేసే వారివలే ఇతను (ము'హమ్మద్) కూడా హెచ్చరిక చేసేవాడు మాత్రమే!

أَزِفَتِ ٱلْـَٔازِفَةُ ۝٥٧

57. రానున్న ఘడియ (పునరుత్థానదినం) సమీపంలోనే వుంది.

لَيْسَ لَهَا مِن دُونِ ٱللَّهِ كَاشِفَةٌ ۝٥٨

58. అల్లాహ్ తప్ప మరెవ్వరూ దానిని తొలగించ లేరు.

أَفَمِنْ هَـٰذَا ٱلْحَدِيثِ تَعْجَبُونَ ۝٥٩

59. ఏమీ? మీరు ఈ సందేశాన్ని చూసి ఆశ్చర్యపడుతున్నారా?

وَتَضْحَكُونَ وَلَا تَبْكُونَ ۝٦٠

60. మరియు మీరు నవ్వుతున్నారా? మరియు మీకు ఏడుపు రావటంలేదా?

---

23. 'ఆద్ జాతివారి గాథకై చూడండి, **7:65-69** వీరు నూ'హ్ జాతివారి తరువాత నాశనం చేయబడ్డవారు.
24. స'మూద్ జాతివారి గాథకై చూడండి, **7:73,** మరియు **26:141-158.**
25. లూ'త్ ప్రజల నాశనానికై చూడండి, **11:77-83.**
26. చూడండి, **55:13.**

وَأَنتُمْ سَٰمِدُونَ ﴿٦١﴾

61. మరియు మీరు నిర్లక్ష్యంలో మునిగి ఉన్నారు.[27]

فَٱسْجُدُوا۟ لِلَّهِ وَٱعْبُدُوا۟ ۩ ﴿٦٢﴾

62. కావున! అల్లాహ్‌కు సాష్టాంగం (సజ్దా) చేయండి. మరియు (ఆయనను మాత్రమే) ఆరాధించండి![28] ۩

*****

27. లేక: 'ఆటపాటల్లో మునిగి ఉన్నారా?'

28. ఈ ఆజ్ఞను పాటిస్తూ దైవప్రవక్త (స'అస) సజ్దా చేశారు. అతనితోబాటు స'హాబా (ర'ది.'అన్హుమ్)లు మరియు అక్కడున్న ముష్రికీన్ కూడా సజ్దాచేశారు.

***

54. సూరహ్ అల్-ఖమర్

سُورَةُ القَمَر

అల్-ఖమరు: చంద్రుడు, The Moon. మొదటి ఆయత్‌లో ఈ పేరు ఉంది. ఈ సమూహంలో ఇది 5వ సూరహ్‌ ఇది మక్కా మొదటి కాలంలో అవతరింపజేయబడింది. దైవప్రవక్త ('స'అస) పండుగ('ఈద్)ల నమా'జ్‌లలో చదివే సూరాహ్‌లలో సూరహ్ ఖాఫ్ (50) మరియు ఇది పేర్కొనదగినవి. ఇందులో 55 ఆయతులు ఉన్నాయి.

بِسْمِ اللَّهِ الرَّحْمَٰنِ الرَّحِيمِ

అనంత కరుణామయుడు అపార కరుణాప్రదాత అయిన అల్లాహ్ పేరుతో

اقْتَرَبَتِ السَّاعَةُ وَانشَقَّ الْقَمَرُ ①

1. ఆ ఘడియ దగ్గరకువచ్చింది మరియు చంద్రుడు పూర్తిగా చీలిపోయాడు.[1]

وَإِن يَرَوْا آيَةً يُعْرِضُوا وَيَقُولُوا سِحْرٌ مُّسْتَمِرٌّ ②

2. అయినా (సత్యతిరస్కారులు), అద్భుత సూచనను చూసినా తమ ముఖాలను త్రిప్పు కొంటున్నారు. మరియు: "ఇది ఎప్పటినుంచో జరుగుతూ వస్తున్న మంత్రజాలమే." అని అంటున్నారు.

وَكَذَّبُوا وَاتَّبَعُوا أَهْوَاءَهُمْ ۚ وَكُلُّ أَمْرٍ مُّسْتَقِرٌّ ③

3. మరియు వారు దీనిని (ఈ ఖుర్ఆన్‌ను) అసత్యమని తిరస్కరించారు. మరియు తమ మనోవాంఛలను అనుసరించారు. మరియు ప్రతి వ్యవహారం ఒక పర్యవసానానికి చేరవలసి ఉంటుంది.[2]

وَلَقَدْ جَاءَهُم مِّنَ الْأَنبَاءِ مَا فِيهِ مُزْدَجَرٌ ④

4. మరియు వాస్తవానికి, వారివద్దకు సమాచారాలు వచ్చాయి. అందు వారికి మందలింపులు ఉండేవి.

حِكْمَةٌ بَالِغَةٌ ۖ فَمَا تُغْنِ النُّذُرُ ⑤

5. కావలసినంత వివేకమూ ఉండేది. కాని ఆ హెచ్చరికలు వారికి ప్రయోజనకరం కాలేదు.

فَتَوَلَّ عَنْهُمْ ۘ يَوْمَ يَدْعُ الدَّاعِ إِلَىٰ شَيْءٍ نُّكُرٍ ⑥

6. కావున (ఓ ము'హమ్మద్!) నీవు వారి నుండి మరలిపో! పిలిచేవాడు భయంకరమైన ఒక విషయం వైపునకు పిలిచే రోజున;

1. ఈ అద్భుత నిదర్శనం, మక్కావాసుల కోరికపై దైవప్రవక్త ('స'అస) చూపించారు. ('స. ముస్లిం).
2. ప్రతి కార్యానికి పర్యవసానం ఉంది. అంటే మంచికి మంచి ప్రతిఫలం మరియు చెడుకు శిక్ష. ఈ ప్రతిఫలం ఈ లోకంలోనేలభించవచ్చు లేనిచో పరలోకంలోతప్పకుండా లభిస్తుంది.

خُشَّعًا أَبْصَارُهُمْ يَخْرُجُونَ مِنَ الْأَجْدَاثِ كَأَنَّهُمْ جَرَادٌ مُّنتَشِرٌ ﴿٧﴾

7. వారి చూపులు క్రిందికి వాలిఉంటాయి, వారు చెల్లాచెదురైన మిడతలవలే, తమ గోరీలనుండి లేచి బయటికి వస్తారు;

مُّهْطِعِينَ إِلَى الدَّاعِ ۖ يَقُولُ الْكَافِرُونَ هَٰذَا يَوْمٌ عَسِرٌ ﴿٨﴾

8. వేగంగా పిలిచేవాని వైపునకు! సత్య తిరస్కారులు: "ఇది చాలా కఠినమైన రోజు." అని అంటారు. (3/8)

كَذَّبَتْ قَبْلَهُمْ قَوْمُ نُوحٍ فَكَذَّبُوا عَبْدَنَا وَقَالُوا مَجْنُونٌ وَازْدُجِرَ ﴿٩﴾

9. * వారికి పూర్వం నూ'హ్[3] జాతివారు (తమ ప్రవక్తలను) అసత్యవాదులని తిరస్కరించి ఉన్నారు, అప్పుడు వారు మా దాసుణ్ణి: "అసత్యవాది!" అని అన్నారు. మరియు: "ఇతడు పిచ్చివాడు." అని అన్నారు. మరియు అతను కసిరికొట్టబడ్డాడు.

فَدَعَا رَبَّهُ أَنِّي مَغْلُوبٌ فَانتَصِرْ ﴿١٠﴾

10. అప్పుడతను తన ప్రభువును ఇలా ప్రార్థించాడు: "నిశ్చయంగా నేను ఓడిపోయాను కావున నాకు సహాయం చేయి!"

فَفَتَحْنَا أَبْوَابَ السَّمَاءِ بِمَاءٍ مُّنْهَمِرٍ ﴿١١﴾

11. అప్పుడు మేము ఆకాశపు ద్వారాలు తెరిచి కుంభవర్షాన్ని కురిపించాము.

وَفَجَّرْنَا الْأَرْضَ عُيُونًا فَالْتَقَى الْمَاءُ عَلَىٰ أَمْرٍ قَدْ قُدِرَ ﴿١٢﴾

12. మరియు భూమినుండి ఊటలను పొంగింపజేశాము అపుడు నిర్ణీతకార్యానికి గాను నీళ్ళన్నీ కలిసిపోయాయి.

وَحَمَلْنَاهُ عَلَىٰ ذَاتِ أَلْوَاحٍ وَدُسُرٍ ﴿١٣﴾

13. మరియు మేము అతనిని (నూ'హ్‌ను) పలకలు మరియు మేకులు గల దాని(ఓడ)పై ఎక్కించాము.

تَجْرِي بِأَعْيُنِنَا جَزَاءً لِّمَن كَانَ كُفِرَ ﴿١٤﴾

14. అది మా కన్నుల ముందు తేలియాడుతూ పోయింది. (తన జాతివారిచేత) తిరస్కరింపబడిన వానికి ప్రతిఫలంగా!

وَلَقَد تَّرَكْنَاهَا آيَةً فَهَلْ مِن مُّدَّكِرٍ ﴿١٥﴾

15. మరియు వాస్తవానికి మేము దానిని (ఆ ఓడను) ఒక సూచనగా చేసి వదలిపెట్టాము. అయితే, హితబోధ స్వీకరించేవాడు ఎవడైనా ఉన్నాడా?[4]

3. నూ'హ్ గాథ కోసం చూడండి, 11:25-48 మరియు 26:116.

4. ముద్దకిర్: ఈ పదం అసలు రూపం, 'మజ్'తకిర్.' అంటే హితబోధ స్వీకరించేవాడని అర్థం, (ఫ'త్హ్ అల్-ఖదీర్). చూడండి, 36:41-42.

16. చూశారా! నా శిక్ష మరియు నా హెచ్చరికలు ఎలా ఉండెనో?

فَكَيْفَ كَانَ عَذَابِىْ وَنُذُرِ ﴿١٦﴾

17. మరియు వాస్తవానికి మేము ఈ ఖుర్ఆన్‌ను హితబోధ గ్రహించటం కోసం సులభంచేశాము. అయితే హితబోధను స్వీకరించేవాడు ఎవడైనా ఉన్నాడా?

وَلَقَدْ يَسَّرْنَا الْقُرْاٰنَ لِلذِّكْرِ فَهَلْ مِنْ مُّدَّكِرٍ ﴿١٧﴾

18. ఆద్‌జాతి సత్యాన్ని తిరస్కరించింది. చూశారా! నా శిక్ష మరియు నాహెచ్చరికలు ఎలా ఉండెనో?

كَذَّبَتْ عَادٌ فَكَيْفَ كَانَ عَذَابِىْ وَنُذُرِ ﴿١٨﴾

19. నిశ్చయంగా, మేము పూర్తిగా దురదృష్టమైన (అరిష్టదాయకమైన) ఒక రోజున, తీవ్రమైన ఎడతెగని తుఫానుగాలిని పంపాము.[5]

اِنَّآ اَرْسَلْنَا عَلَيْهِمْ رِيْحًا صَرْصَرًا فِىْ يَوْمِ نَحْسٍ مُّسْتَمِرٍّ ﴿١٩﴾

20. అది ప్రజలను, వేళ్ళతో పెళ్ళగింప బడిన ఖర్జూరపు చెట్లవలె పెళ్ళగించి వేసింది.[6]

تَنْزِعُ النَّاسَ كَاَنَّهُمْ اَعْجَازُ نَخْلٍ مُّنْقَعِرٍ ﴿٢٠﴾

21. ఇక చూశారా! నా శిక్ష మరియు నాహెచ్చరికలు ఎలా ఉండెనో?

فَكَيْفَ كَانَ عَذَابِىْ وَنُذُرِ ﴿٢١﴾

22. మరియు వాస్తవానికి మేము ఈ ఖుర్ఆన్‌ను హితబోధ గ్రహించటం కోసం సులభంచేశాము, అయితే హితబోధను స్వీకరించేవాడు ఎవడైనా ఉన్నాడా?

وَلَقَدْ يَسَّرْنَا الْقُرْاٰنَ لِلذِّكْرِ فَهَلْ مِنْ مُّدَّكِرٍ ﴿٢٢﴾

23. స'మూద్ జాతి హెచ్చరికలను అసత్యాలని తిరస్కరించింది.

كَذَّبَتْ ثَمُوْدُ بِالنُّذُرِ ﴿٢٣﴾

24. అప్పుడు వారు ఇలా అన్నారు: "ఏమీ? మాలోని ఒక వ్యక్తిని, ఒంటరివాడిని, మేము అనుసరించాలా? అలా అయితే నిశ్చయంగా, మేము మార్గభ్రష్టులం మరియు పిచ్చివారం అయినట్లే కదా?"

فَقَالُوْٓا اَبَشَرًا مِّنَّا وَاحِدًا نَّتَّبِعُهٗٓ ۙ اِنَّآ اِذًا لَّفِىْ ضَلٰلٍ وَّسُعُرٍ ﴿٢٤﴾

---

5. ఆ తుఫాను గాలి ఏడు రాత్రులు మరియు ఎనిమిది పగళ్ళు ఎడతెగకుండా వీచింది. ఆ విధంగా ఆ దినాలు, ఆ సత్యతిరస్కారులకు అశుభకరంగా పరిణమించాయి. అంతేగాని విశ్వాసులకు ఏ దినమూ అశుభం కాదు. ఏ దినాన్ని గూడా ఈ ప్రత్యేక దినం అశుభమైనదని అనటం తప్పు. వారంలోని ఏడుదినాలూ మంచివే.

6. చూడండి, 69:6-8.

25. "ఏమీ? మా అందరిలో, కేవలం అతని మీదనే (దివ్య) సందేశం పంపబడిందా? అలాకాదు! అసలు అతను అసత్యవాది, డంబాలు పలికేవాడు!"

ءَاُلْقِیَ الذِّكْرُ عَلَیْهِ مِنْۢ بَیْنِنَا بَلْ هُوَ كَذَّابٌ اَشِرٌ ﴿٢٥﴾

26. అసత్యవాది, డంబాలు పలికేవాడు! ఎవడో రేపే (త్వరలోనే) వారికి తెలిసిపోతుంది!

سَیَعْلَمُوْنَ غَدًا مَّنِ الْكَذَّابُ الْاَشِرُ ﴿٢٦﴾

27. నిశ్చయంగా, మేము ఆడఒంటెను, వారిని పరీక్షించటం కోసం పంపుతున్నాము, కావున (ఓ 'సాలి'హ్!) వారి విషయంలో వేచి ఉండు మరియు సహనంవహించు!

اِنَّا مُرْسِلُوا النَّاقَةِ فِتْنَةً لَّهُمْ فَارْتَقِبْهُمْ وَاصْطَبِرْ ﴿٢٧﴾

28. మరియు వారి మధ్య నీరు (న్యాయంగా) పంచబడాలని వారికి బోధించు. ప్రతిఒక్కరూ తమవంతు వచ్చే రోజునే త్రాగాలని నియమించబడింది.[7]

وَنَبِّئْهُمْ اَنَّ الْمَآءَ قِسْمَةٌۢ بَیْنَهُمْ ۚ كُلُّ شِرْبٍ مُّحْتَضَرٌ ﴿٢٨﴾

29. ఆ పిదప వారు తమ సహచరుణ్ణి పిలిచారు. వాడు దాన్ని పట్టుకొని (దాని వెనుకకాలి మోకాలినరాలు కోసి) చంపాడు.[8]

فَنَادَوْا صَاحِبَهُمْ فَتَعَاطٰى فَعَقَرَ ﴿٢٩﴾

30. అప్పుడు చూశారా! నా శిక్ష మరియు నాహెచ్చరికలు ఎలా ఉండెనో?

فَكَیْفَ كَانَ عَذَابِیْ وَنُذُرِ ﴿٣٠﴾

31. నిశ్చయంగా, మేము వారి మీదకు ఒక భయంకరమైన శబ్దాన్ని ('సయ్'హను) పంపాము, దాంతో వారు త్రొక్కబడిన పశువుల దొడ్డి కంచెవలే నుగ్గునుగ్గు అయిపోయారు.

اِنَّاۤ اَرْسَلْنَا عَلَیْهِمْ صَیْحَةً وَّاحِدَةً فَكَانُوْا كَهَشِیْمِ الْمُحْتَظِرِ ﴿٣١﴾

32. మరియు వాస్తవానికి, మేము ఈ ఖుర్ఆన్‌ను హితబోధ గ్రహించటానికి సులభం చేశాము, అయితే హితబోధ స్వీకరించేవాడు ఎవడైనా ఉన్నాడా?

وَلَقَدْ یَسَّرْنَا الْقُرْاٰنَ لِلذِّكْرِ فَهَلْ مِنْ مُّدَّكِرٍ ﴿٣٢﴾

33. లూ'త్ జాతి కూడా హెచ్చరికలను అసత్యాలని తిరస్కరించింది.

كَذَّبَتْ قَوْمُ لُوْطٍۭ بِالنُّذُرِ ﴿٣٣﴾

---

7. చూడండి, 26:155. ఒకరోజు ఒంటెను నీరుత్రాగనివ్వాలి, రెండవరోజు ప్రజలు త్రాగాలి.
8. చూడండి, 7:77.

إِنَّآ أَرۡسَلۡنَا عَلَيۡهِمۡ حَاصِبًا إِلَّآ ءَالَ لُوطٖۖ نَّجَّيۡنَٰهُم بِسَحَرٖ ٣٤

34. నిశ్చయంగా, మేము, లూ'త్ ఇంటి వారు తప్ప! ఇతరుల మీదికి రాళ్ళు విసిరే 'తుఫాన్ గాలిని పంపాము. (లూ'త్ ఇంటి) వారిని మేము వేకువజామున రక్షించాము;[9]

نِّعۡمَةٗ مِّنۡ عِندِنَاۚ كَذَٰلِكَ نَجۡزِي مَن شَكَرَ ٣٥

35. మా తరఫునుండి అనుగ్రహంగా. ఈ విధంగా మేము కృతజ్ఞులకు ప్రతిఫలం ఇస్తాము.

وَلَقَدۡ أَنذَرَهُم بَطۡشَتَنَا فَتَمَارَوۡاْ بِٱلنُّذُرِ ٣٦

36. మరియు వాస్తవానికి (లూ'త్ తన జాతి) వారిని మా రాబోయే శిక్షను గురించి హెచ్చరించాడు. కాని వారు మా హెచ్చరికలను సందేహించి (మొండి) వాదనలకు దిగారు!

وَلَقَدۡ رَٰوَدُوهُ عَن ضَيۡفِهِۦ فَطَمَسۡنَآ أَعۡيُنَهُمۡ فَذُوقُواْ عَذَابِي وَنُذُرِ ٣٧

37. మరియు వాస్తవానికి వారు అతని అతిథులను[10] అతని నుండి బలవంతంగా లాక్కోవాలని అనుకున్నారు. కావున మేము వారి కళ్ళను పోగొట్టాము. (వారితో ఇలా అన్నాము): "ఇప్పుడు నా శిక్షను మరియు నా హెచ్చరికను చవిచూడండి."

وَلَقَدۡ صَبَّحَهُم بُكۡرَةً عَذَابٞ مُّسۡتَقِرّٞ ٣٨

38. మరియు వాస్తవానికి, ఉదయపు వేళ శాశ్వతమైన శిక్ష వారిమీద పడింది:

فَذُوقُواْ عَذَابِي وَنُذُرِ ٣٩

39. "ఇక మీరు నా శిక్షను మరియు నా హెచ్చరికలను చవిచూడండి."

وَلَقَدۡ يَسَّرۡنَا ٱلۡقُرۡءَانَ لِلذِّكۡرِ فَهَلۡ مِن مُّدَّكِرٖ ٤٠

40. మరియు వాస్తవానికి మేము ఈ ఖుర్ఆన్‌ను హితబోధ గ్రహించడానికి సులభం చేశాము. అయితే, హితబోధ స్వీకరించే వాడు ఎవడైనా ఉన్నాడా?

وَلَقَدۡ جَآءَ ءَالَ فِرۡعَوۡنَ ٱلنُّذُرُ ٤١

41. మరియు వాస్తవానికి ఫిర్'ఔన్ జాతి వారికి కూడా హెచ్చరికలు వచ్చాయి.

---

9. ఆల-లూ'తున్: అంటే అతనితో సహా అతని ఇద్దరు కూతుళ్ళు మరియు కొందరు అతని అనుచరులు. అతని భార్య సత్యతిరస్కారులలో చేరిపోయింది. ఈ గాథ వివరాల కోసం చూడండి, **11:69-83**.

10. వారు జిబ్రీల్, మీకాయీ'ల్ మరియు ఇస్రాఫీల్ ('అలైహిమ్.స.)లు. చూడండి, **11:77-79**.

كَذَّبُوا بِاٰيٰتِنَا كُلِّهَا فَاَخَذْنٰهُمْ اَخْذَ عَزِيْزٍ مُّقْتَدِرٍ ﴿٤٢﴾

42. వారు మా సూచనలను అన్నిటినీ అబద్ధాలని తిరస్కరించారు, కావున మేము వారిని పట్టుకున్నాము, సర్వశక్తిమంతుడు సర్వసమర్థుడు పట్టుకునే విధంగా!

اَكُفَّارُكُمْ خَيْرٌ مِّنْ اُولٰٓئِكُمْ اَمْ لَكُمْ بَرَآءَةٌ فِى الزُّبُرِ ﴿٤٣﴾

43. (ఓ ఖురేషులారా!) ఏమీ? మీ సత్యతిరస్కారులు మీకు పూర్వం గడిచిన వారికంటే శ్రేష్ఠులా? లేక దివ్య గ్రంథాలలో మీ కొరకు (మా శిక్ష నుండి) ఏదైనా మినహాయింపు వ్రాయబడి ఉందా?

اَمْ يَقُوْلُوْنَ نَحْنُ جَمِيْعٌ مُّنْتَصِرٌ ﴿٤٤﴾

44. లేక వారు: "మాది ఒక శక్తిగల వర్గం, (కావున) మేము ప్రాబల్యం పొందగలం" అని అంటున్నారా?

سَيُهْزَمُ الْجَمْعُ وَيُوَلُّوْنَ الدُّبُرَ ﴿٤٥﴾

45. కాని త్వరలోనే ఈ శక్తిగల వర్గం పరాజయం పొందగలదు. మరియు వారు వెన్నుచూపి పారిపోతారు.[11]

بَلِ السَّاعَةُ مَوْعِدُهُمْ وَالسَّاعَةُ اَدْهٰى وَاَمَرُّ ﴿٤٦﴾

46. అంతేకాదు! అంతిమ ఘడియయే, వారి వాగ్దాన సమయం మరియు ఆ ఘడియ ఎంతో దారుణమైనది మరియు ఎంతో తీవ్రమైనదీను (చేదైనదీను).

اِنَّ الْمُجْرِمِيْنَ فِىْ ضَلٰلٍ وَّسُعُرٍ ﴿٤٧﴾

47. నిశ్చయంగా, పాపాత్ములు మార్గ భ్రష్టత్వంలో ఉన్నారు మరియు వారు (పరలోకంలో) నరకాగ్నిలో కాలుతారు.

يَوْمَ يُسْحَبُوْنَ فِى النَّارِ عَلٰى وُجُوْهِهِمْ ذُوْقُوْا مَسَّ سَقَرَ ﴿٤٨﴾

48. ఆ రోజు వారు తమ ముఖాల మీద నరకాగ్నిలోకి ఈడ్చబడతారు; (వారితో): "నరకాగ్ని స్పర్శను చవిచూడండి!" అని అనబడుతుంది.[12]

اِنَّا كُلَّ شَىْءٍ خَلَقْنٰهُ بِقَدَرٍ ﴿٤٩﴾

49. నిశ్చయంగా, మేము ప్రతి దానిని ఒక విధివ్రాత(ఖద్ర్)తో సృష్టించాము.[13]

---

11. దైవప్రవక్త ('స'అస) ఈ ఆయత్‌ను బద్ర్ యుద్ధ ఆరంభంలో చదివారు.

12. చూడండి, **33:66** మరియు **25:34**.

13. అహ్లెసున్నత్ వల్-జమా'అత్ విద్వాంసులు ఈ ఆయత్ మరియు ఇటువంటి ఆయత్‌ల ఆధారంగా అంటారు. అల్లాహ్(సు.తా.)కు మానవులను సృష్టించకముందే వారికి సంబంధించిన అన్ని విషయాల జ్ఞానముంది, కావున ఆయన అందరి 'ఖద్ర్,' Destiny, విధి, అంటే విధివ్రాత, నియమం, లేక అదృష్టం ముందే వ్రాసిపెట్టాడు. (ఇబ్నె-కసీ'ర్).

وَمَآ اَمۡرُنَآ اِلَّا وَاحِدَةٌ كَلَمۡحٍۢ بِالۡبَصَرِ ۝٥٠

50. మరియు మా ఆజ్ఞ కేవలం ఒక్కటే చాలు, కనురెప్పపాటుది, (అది అయి పోతుంది).[14]

وَلَقَدۡ اَهۡلَكۡنَآ اَشۡيَاعَكُمۡ فَهَلۡ مِنۡ مُّدَّكِرٍ ۝٥١

51. మరియు వాస్తవానికి, మేము మీవంటి వారిని, ఎందరినో నాశనంచేశాము. అయితే, హితబోధస్వీకరించేవాడు ఎవడైనాఉన్నాడా?

وَكُلُّ شَىۡءٍ فَعَلُوۡهُ فِى الزُّبُرِ ۝٥٢

52. మరియు వారు చేసిన ప్రతివిషయం వారి కర్మగ్రంథాలలో (చిట్టాలలో) వ్రాయబడి ఉంది.[15]

وَكُلُّ صَغِيۡرٍ وَّكَبِيۡرٍ مُّسۡتَطَرٌ ۝٥٣

53. మరియు ప్రతి చిన్న మరియు ప్రతి పెద్ద విషయం అన్నీ వ్రాయబడి ఉన్నాయి.[16]

اِنَّ الۡمُتَّقِيۡنَ فِىۡ جَنّٰتٍ وَّنَهَرٍ ۝٥٤

54. నిశ్చయంగా, దైవభీతి గలవారు స్వర్గవనాలలో సెలయేళ్ళదగ్గర ఉంటారు.

فِىۡ مَقۡعَدِ صِدۡقٍ عِنۡدَ مَلِيۡكٍ مُّقۡتَدِرٍ ۝٥٥

55. సత్యపీఠం మీద,[17] విశ్వసామ్రాట్టు,[18] సర్వసమర్థుని సన్నిధిలో. **(1/2)**

*****

14. అల్లాహ్ (సు.తా.) ఏదైనా చేయాలనుకుంటే, దానిని: 'అయిపో!' అని అంటాడు. అంతే అది అయిపోతుంది. చూడండి, **2:117, 3:47, 59, 6:73, 16:40, 19:35, 36:82, 40:68**.

15. లేక లౌ'హె మ'హ్ఫూ''జ్‌లో వ్రాయబడిఉంది.

16. అంటే మానవుల కర్మలూ, మాటలూ అన్నీ వ్రాయబడి ఉన్నాయి చిన్నవి గానీ పెద్దవి గానీ, మంచివి గానీ చెడ్డవి గానీ!

17. మఖ్'అది-సిద్ఖిన్: గౌరవప్రదమైన స్థానంలో అంటే స్వర్గం.

18. చూడండి, **20:114** వ్యాఖ్యానం **63**.

***

55. సూరహ్ అర్-ర'హ్మాన్

سُوْرَةُ الرَّحْمٰن

అర్-ర'హ్మాన్: అనంతకరుణామయుడు. చాలా మంది వ్యాఖ్యాతలు ఈ సూరహ్ మదీనాలో అవతరింపజేయబడిందని అంటారు. ఈ సూరహ్‌లో 78 ఆయతులు ఉన్నాయి. ఈ సముదాయంలో ఇది 6వది. దీనిపేరు మొదటి ఆయత్‌లోనే ఉంది. ఇది పునరుత్థానదినం గురించి వివరిస్తోంది. దైవప్రవక్త('స'అస) ప్రవచనం: "ఏమీ? మీరు మౌనం వహిస్తున్నారా? మీ కంటే జిన్నాతులు మేలు! రాత్రి నేను ఈ సూరహ్‌ను జిన్నాతులకు వినిపించినప్పుడు నేను: 'ఫబి అయ్యి ఆలాయి' రబ్బికుమా తుకజ్జి'బాన్.' చదివినప్పుడల్లా జిన్నాతులు దానికి జవాబుగా: 'ఓ మా ప్రభూ! మేము నీ యొక్క ఏ అనుగ్రహాలను కూడా నిరాకరించడం లేదు! సర్వస్తోత్రాలకు అర్హుడవు నీవు మాత్రమే!' అని అన్నారు." (తిర్మిజీ', అల్బానీ ప్రమాణీకం.

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ ○

అనంత కరుణామయుడు అపార కరుణాప్రదాత అయిన అల్లాహ్ పేరుతో

اَلرَّحْمٰنُ ۝١

1. * అనంత కరుణామయుడు (అల్లాహ్)!

عَلَّمَ الْقُرْاٰنَ ۝٢

2. ఆయనే ఈ ఖుర్ఆన్‌ను నేర్పాడు.[1]

خَلَقَ الْاِنْسَانَ ۝٣

3. ఆయనే మానవుణ్ణి సృష్టించాడు.

عَلَّمَهُ الْبَيَانَ ۝٤

4. ఆయనే అతనికి మాట్లాడటం నేర్పాడు.

اَلشَّمْسُ وَالْقَمَرُ بِحُسْبَانٍ ۝٥

5. సూర్యుడు మరియు చంద్రుడు ఒక నియమిత గమనాన్ని (నియమిత పరిధిలో) అనుసరిస్తున్నారు.

وَّالنَّجْمُ وَالشَّجَرُ يَسْجُدٰنِ ۝٦

6. మరియు నక్షత్రాలు మరియు వృక్షాలు అన్నీ ఆయనకు సాష్టాంగం (సజ్దా) చేస్తూ ఉంటాయి.[2]

---

1. ఇది మక్కా ముష్రికులకు ఇవ్వబడిన జవాబు. ఎందుకంటే వారు, దైవప్రవక్త ('స'అస) మీద, ఈ ఖుర్ఆన్‌ను అతనికి ఒక మానవుడు నేర్పాడు అనే అపనింద మోపారు. కాని వాస్తవానికి అల్లాహ్(సు.తా.) దీనిని తన సందేశహరునికి నేర్పాడు మరియు అతను తమ అనుచరులకు (ర'ది.'అన్హుమ్) నేర్పారు, (ఫ'త్హ్ అల్-ఖదీర్).
2. చూడండి, 22:18.

7. మరియు ఆయనే ఖగోళాన్ని పైకెత్తి ఉంచాడు మరియు ఆయనే త్రాసును నెలకొల్పాడు.[3]

وَالسَّمَآءَ رَفَعَهَا وَوَضَعَ الْمِيزَانَ ٧

8. తద్వారా మీరు తూకంలో మోసానికి పాల్పడకూడదని![4]

اَلَّا تَطْغَوْا فِى الْمِيزَانِ ٨

9. మరియు న్యాయంగా తూకంచేయండి మరియు తూకంలో తగ్గించకండి.

وَاَقِيمُوا الْوَزْنَ بِالْقِسْطِ وَلَا تُخْسِرُوا الْمِيزَانَ ٩

10. మరియు ఆయన, భూమిని సకల జీవరాసులకొరకు ఉంచాడు.

وَالْاَرْضَ وَضَعَهَا لِلْاَنَامِ ١٠

11. అందులో రకరకాల ఫలాలు మరియు పొరలలో (పుష్పకోశాలలో) ఉండే ఖర్జూర పండ్లు ఉన్నాయి.

فِيهَا فَاكِهَةٌ وَّالنَّخْلُ ذَاتُ الْاَكْمَامِ ١١

12. మరియు దంట్లపై (పొరలలో చుట్టబడి)[5] ఉన్న ధాన్యం మరియు సుగంధ పుష్పాలు కూడా!

وَالْحَبُّ ذُو الْعَصْفِ وَالرَّيْحَانُ ١٢

13. అయితే మీరిరువురు (మానవులు మరియు జిన్నాతులు) మీ ప్రభువు యొక్క ఏ యే అనుగ్రహాలను నిరాకరిస్తారు?

فَبِاَىِّ اٰلَآءِ رَبِّكُمَا تُكَذِّبٰنِ ١٣

14. ఆయన మానవుణ్ణి పెంకులాంటి శబ్దమిచ్చే మట్టితో[6] సృష్టించాడు.

خَلَقَ الْاِنْسَانَ مِنْ صَلْصَالٍ كَالْفَخَّارِ ١٤

15. మరియు జిన్నాతులను అగ్ని జ్వాలలతో సృష్టించాడు.[7]

وَخَلَقَ الْجَآنَّ مِنْ مَّارِجٍ مِّنْ نَّارٍ ١٥

---

3. అంటే ప్రపంచంలో న్యాయాన్ని నెలకొల్పాడు. చూడండి, 57:25, 42:17.
4. అంటే న్యాయానికి విరుద్ధంగా పోకండి, న్యాయాన్ని భంగపరచకండి.
5. అల్'అ'స్ఫు: అంటే ఎండిన గడ్డి, గడ్డి పరక, పొట్టు, ఊక, పొర, ధాన్యపు దంట్లు ఎండిపోయిన తరువాత 'అ'స్ఫ్‌గా మారిపోతాయి. దానిని పశువులు తింటాయి.
6. 'సల్'సాలిన్: అంటే ఎండిన మట్టి. ఫ'ఖ్ఖారున్: అంటే మంటలో కాలిన మట్టి ఇంకా చూడండి, 15:26.
7. చూడండి, 15:27, 6:100 మరియు 37:158.

16. అయితే మీరివురు మీ ప్రభువు యొక్క ఏ యే అనుగ్రహాలను నిరాకరిస్తారు?

فَبِأَيِّ آلَاءِ رَبِّكُمَا تُكَذِّبَانِ ﴿١٦﴾

17. ఆయనే రెండు తూర్పు(దిక్కు)లకు మరియు రెండు పడమర(దిక్కు)లకు ప్రభువు.[8]

رَبُّ الْمَشْرِقَيْنِ وَرَبُّ الْمَغْرِبَيْنِ ﴿١٧﴾

18. అయితే మీరిరువురు మీ ప్రభువు యొక్క ఏయే అనుగ్రహాలను నిరాకరిస్తారు?

فَبِأَيِّ آلَاءِ رَبِّكُمَا تُكَذِّبَانِ ﴿١٨﴾

19. ఆయనే రెండు సముద్రాలను కలుసుకోవటానికి వదలిపెట్టాడు.

مَرَجَ الْبَحْرَيْنِ يَلْتَقِيَانِ ﴿١٩﴾

20. ఆ రెండింటి మధ్య, అవి అతిక్రమించలేని అడ్డుతెర వుంది.[9]

بَيْنَهُمَا بَرْزَخٌ لَّا يَبْغِيَانِ ﴿٢٠﴾

21. అయితే మీరిరువురు మీ ప్రభువు యొక్క ఏయే అనుగ్రహాలను నిరాకరిస్తారు?

فَبِأَيِّ آلَاءِ رَبِّكُمَا تُكَذِّبَانِ ﴿٢١﴾

22. ఆ రెండింటి నుండి ముత్యాలు మరియు పగడాలు వస్తాయి.

يَخْرُجُ مِنْهُمَا اللُّؤْلُؤُ وَالْمَرْجَانُ ﴿٢٢﴾

23. అయితే మీరిరువురు మీ ప్రభువు యొక్క ఏయే అనుగ్రహాలను నిరాకరిస్తారు?

فَبِأَيِّ آلَاءِ رَبِّكُمَا تُكَذِّبَانِ ﴿٢٣﴾

24. మరియు ఎత్తైన కొండలవలే సముద్రంలో పయనించే ఓడలు ఆయనకు చెందినవే![10]

وَلَهُ الْجَوَارِ الْمُنشَآتُ فِي الْبَحْرِ كَالْأَعْلَامِ ﴿٢٤﴾

25. అయితే మీరిరువురు మీ ప్రభువు యొక్క ఏయే అనుగ్రహాలను నిరాకరిస్తారు?

فَبِأَيِّ آلَاءِ رَبِّكُمَا تُكَذِّبَانِ ﴿٢٥﴾

---

8. చూడండి, 37:5 మరియు 70:40.

9. ఈ విషయం ఎన్నో విధాలుగా బోధించబడింది: (1) భూమిపై మంచి నీళ్ళ నదులు, చెరువులు సరస్సులు మొదలైనవి మరియు ఉప్పునీటి సముద్రాలు, అన్నీ భూమి మీదనే ఉన్నా, వాటి రుచులు వేరు వేరుగా ఉన్నాయి. (2) ఉప్పునీటి సముద్రాలలో మంచినీటి ప్రవాహాలు ప్రవహిస్తూ ఉంటాయి. కాని అవి కలిసిపోవు. వాటి రుచి, భిన్నంగానే ఉంటుంది. (3) మరికొన్ని చోట్లలో నదుల నీరు సముద్రంలో పోయి కలుస్తుంది. చాలా దూరం వరకు ఒకవైపు సముద్రపు నీళ్ళు ఉప్పుగానూ మరొక వైపు నది నీళ్ళు తియ్యగాను ఉంటాయి. ఇంకా చూడండి, 25:53.

10. చూడండి, 42:32-34.

كُلُّ مَنْ عَلَيْهَا فَانٍ ﴿٢٦﴾

26. దానిపై (భూమిపై) నున్నది ప్రతిదీ నశిస్తుంది.

وَّيَبْقٰى وَجْهُ رَبِّكَ ذُو الْجَلٰلِ وَالْاِكْرَامِ ﴿٢٧﴾

27. మరియు మిగిలివుండేది, కేవలం మహిమాన్వితుడు[11] మరియు పరమదాత[12] అయిన నీప్రభువు ముఖం(ఉనికి)మాత్రమే![13]

فَبِاَيِّ اٰلَاۤءِ رَبِّكُمَا تُكَذِّبٰنِ ﴿٢٨﴾

28. అయితే మీరిరువురు మీ ప్రభువు యొక్క ఏయే అనుగ్రహాలను నిరాకరిస్తారు?

يَسْـَٔلُهٗ مَنْ فِى السَّمٰوٰتِ وَالْاَرْضِؕ كُلَّ يَوْمٍ هُوَ فِىْ شَاْنٍ ﴿٢٩﴾

29. భూమిలో మరియు ఆకాశాలలో నున్న ప్రతిదీ (తన జీవనోపాధి కొరకు) ఆయననే యాచిస్తుంది. మరియు ప్రతిక్షణం (రోజు) ఆయన ఒకకార్యంలో నిమగ్నుడై ఉంటాడు.

فَبِاَيِّ اٰلَاۤءِ رَبِّكُمَا تُكَذِّبٰنِ ﴿٣٠﴾

30. అయితే మీరిరువురు మీ ప్రభువు యొక్క ఏయే అనుగ్రహాలను నిరాకరిస్తారు?

سَنَفْرُغُ لَكُمْ اَيُّهَ الثَّقَلٰنِ ﴿٣١﴾

31. భారాలనుమోసే మీరిద్దరు![14] త్వరలోనే మేము మీ విషయం నిర్ణయించగలము.

فَبِاَيِّ اٰلَاۤءِ رَبِّكُمَا تُكَذِّبٰنِ ﴿٣٢﴾

32. అయితే మీరిరువురు మీ ప్రభువు యొక్క ఏయే అనుగ్రహాలను నిరాకరిస్తారు?

يٰمَعْشَرَ الْجِنِّ وَالْاِنْسِ اِنِ اسْتَطَعْتُمْ اَنْ تَنْفُذُوْا مِنْ اَقْطَارِ السَّمٰوٰتِ وَالْاَرْضِ فَانْفُذُوْاؕ لَا تَنْفُذُوْنَ اِلَّا بِسُلْطٰنٍ ﴿٣٣﴾

33. ఓ జిన్నాతుల మరియు మానవ జాతి వారలారా! ఒకవేళ మీరు ఆకాశాల మరియు భూమి యొక్క సరిహద్దుల నుండి బయటికి వెళ్ళిపోగలిగితే, వెళ్ళిపొండి! ఆయన (అల్లాహ్) యొక్క సెలవు లేనిదే మీరు వాటి నుండి వెళ్ళిపోలేరు.[15]

---

11. జు'ల్-జలాల్: ***Majesty,*** Possessor of Glory, Greatness, సర్వశ్రేష్ఠుడు, మహిమాన్వితుడు, ఘనత, వైభవం, విఖ్యాతి, ప్రతాపం గలవాడు, సార్వభౌముడు.
12. అల్-ఇక్రామ్: ***Most Generous,*** Bounteous, Noble, Honourable, పరమదాత, దాతృత్వుడు, ఆదరణీయుడు, మహోపకారి, ఉదారుడు, దివ్యుడు. చూడండి, **55:78.**
జుల్-జలాలి వల్-ఇక్రామ్(**85**): ***Lord of Majesty and Generosity,*** సర్వశ్రేష్ఠ దాత. మహిమాన్వితుడు మరియు పరమదాత, ఇవి అల్లాహ్ (సు.తా.) అత్యుత్తమ పేర్లు.
13. చూడండి, **28:88.**
14. అస్-స'ఖలాని: దీని మరొక తాత్పర్యం: ' భూమికి భారమైన మీరిద్దరు!' అని ఇవ్వబడింది. ఈపదం జిన్నాతులు మరియు మానవుల కోసం వాడబడింది.
15. అల్లాహ్ (సు.తా.) యొక్క విధివ్రాత నుండి పారిపోగల శక్తి ఎవ్వరికీ లేదు. ఎక్కడికి పారిపోగలరు? అల్లహ్ (సు.తా.) హద్దులలో లేని చోటు అనేదే లేదు!

فَبِأَيِّ آلَاءِ رَبِّكُمَا تُكَذِّبَانِ ﴿٣٤﴾

34. అయితే మీరిరువురు మీ ప్రభువు యొక్క ఏయే అనుగ్రహాలను నిరాకరిస్తారు?

يُرْسَلُ عَلَيْكُمَا شُوَاظٌ مِّن نَّارٍ وَنُحَاسٌ فَلَا تَنتَصِرَانِ ﴿٣٥﴾

35. మీ ఇద్దరిపైకి అగ్నిజ్వాలలు మరియు పొగ[16] పంపబడతాయి. అప్పుడు మీరు ఎదుర్కోలేరు (మిమ్మల్ని మీరు కాపాడుకోలేరు).

فَبِأَيِّ آلَاءِ رَبِّكُمَا تُكَذِّبَانِ ﴿٣٦﴾

36. అయితే మీరిరువురు మీ ప్రభువు యొక్క ఏయే అనుగ్రహాలను నిరాకరిస్తారు?

فَإِذَا انشَقَّتِ السَّمَاءُ فَكَانَتْ وَرْدَةً كَالدِّهَانِ ﴿٣٧﴾

37. మరియు ఆకాశం ప్రేలిపోయినప్పుడు అది మండే నూనెగా ఎర్రగా మారిపోతుంది.[17]

فَبِأَيِّ آلَاءِ رَبِّكُمَا تُكَذِّبَانِ ﴿٣٨﴾

38. అయితే మీరిరువురు మీ ప్రభువు యొక్క ఏయే అనుగ్రహాలను నిరాకరిస్తారు?

فَيَوْمَئِذٍ لَّا يُسْأَلُ عَن ذَنبِهِ إِنسٌ وَلَا جَانٌّ ﴿٣٩﴾

39. ఇక, ఆ రోజు ఏ మానవునితో గానీ, లేక ఏ జిన్నాతునితో గానీ అతని పాపాలను గురించి అడగడం జరుగదు.[18]

فَبِأَيِّ آلَاءِ رَبِّكُمَا تُكَذِّبَانِ ﴿٤٠﴾

40. అయితే మీరిరువురు మీ ప్రభువు యొక్క ఏయే అనుగ్రహాలను నిరాకరిస్తారు?

يُعْرَفُ الْمُجْرِمُونَ بِسِيمَاهُمْ فَيُؤْخَذُ بِالنَّوَاصِي وَالْأَقْدَامِ ﴿٤١﴾

41. ఈ నేరస్తులు వారి వారి ముఖ చిహ్నాలతోనే గుర్తింపబడతారు. అప్పుడు వారు, వారి ముంగురులు మరియు కాళ్ళుపట్టి లాగబడతారు.[19]

فَبِأَيِّ آلَاءِ رَبِّكُمَا تُكَذِّبَانِ ﴿٤٢﴾

42. అయితే మీరిరువురు మీ ప్రభువు యొక్క ఏయే అనుగ్రహాలను నిరాకరిస్తారు?

هَٰذِهِ جَهَنَّمُ الَّتِي يُكَذِّبُ بِهَا الْمُجْرِمُونَ ﴿٤٣﴾

43. ఈ నేరస్థులు అసత్యమని తిరస్కరిస్తూ వుండిన నరకం ఇదే!

16. ను'హాసున్: దీని మరొక అర్థం కరిగిన రాగి లేక ఇత్తడి.
17. అద్దిహాను: దీని మరొక అర్థం ఎర్రని చర్మం (పచ్చిది లేదా శుభ్రం చేసింది).
18. చూడండి, 18:49 వారి, నాలుకలు చేతులు మరియు కాళ్ళు వారికి వ్యతిరేకంగా సాక్ష్యమిస్తాయి. ఇంకా చూడండి, 24:24.
19. చూడండి, 96:15-16.

يَطُوفُونَ بَيْنَهَا وَبَيْنَ حَمِيمٍ آنٍ ﴿٤٤﴾

44. వారు దానిలో (ఆ నరకంలో) మరియు సలసల కాగే నీటి మధ్య అటూ ఇటూ తిరుగుతూ ఉంటారు.

فَبِأَيِّ آلَاءِ رَبِّكُمَا تُكَذِّبَانِ ﴿٤٥﴾

45. అయితే మీరిరువురు మీ ప్రభువు యొక్క ఏయే అనుగ్రహాలను నిరాకరిస్తారు?

وَلِمَنْ خَافَ مَقَامَ رَبِّهِ جَنَّتَانِ ﴿٤٦﴾

46. మరియు ఎవడైతే తన ప్రభువు సన్నిధిలో హాజరుకావలసి ఉంటుందనే భయం కలిగిఉంటాడో, అతనికి రెండు స్వర్గ వనాలుంటాయి.

فَبِأَيِّ آلَاءِ رَبِّكُمَا تُكَذِّبَانِ ﴿٤٧﴾

47. అయితే మీరిరువురు మీ ప్రభువు యొక్క ఏయే అనుగ్రహాలను నిరాకరిస్తారు?

ذَوَاتَا أَفْنَانٍ ﴿٤٨﴾

48. అవి రెండూ అనేక శాఖల (వృక్షాల)తో నిండి ఉంటాయి.[20]

فَبِأَيِّ آلَاءِ رَبِّكُمَا تُكَذِّبَانِ ﴿٤٩﴾

49. అయితే మీరిరువురు మీ ప్రభువు యొక్క ఏయే అనుగ్రహాలను నిరాకరిస్తారు?

فِيهِمَا عَيْنَانِ تَجْرِيَانِ ﴿٥٠﴾

50. ఆ రెండింటిలో రెండు సెలయేళ్ళు ప్రవహిస్తూ ఉంటాయి.[21]

فَبِأَيِّ آلَاءِ رَبِّكُمَا تُكَذِّبَانِ ﴿٥١﴾

51. అయితే మీరిరువురు మీ ప్రభువు యొక్క ఏయే అనుగ్రహాలను నిరాకరిస్తారు?

فِيهِمَا مِنْ كُلِّ فَاكِهَةٍ زَوْجَانِ ﴿٥٢﴾

52. ఆ రెండింటిలో ప్రతిఫలము జోడుగా (రెండు రకాలుగా) ఉంటుంది.

فَبِأَيِّ آلَاءِ رَبِّكُمَا تُكَذِّبَانِ ﴿٥٣﴾

53. అయితే మీరిరువురు మీ ప్రభువు యొక్క ఏయే అనుగ్రహాలను నిరాకరిస్తారు?

مُتَّكِئِينَ عَلَىٰ فُرُشٍ بَطَائِنُهَا مِنْ إِسْتَبْرَقٍ ۚ وَجَنَى الْجَنَّتَيْنِ دَانٍ ﴿٥٤﴾

54. వారు జరీపని అస్తరుగల పట్టు తివాచీల మీద ఆనుకొని కూర్చొని ఉంటారు. మరియు ఆ రెండు స్వర్గవనాల ఫలాలు దగ్గరగా అందుబాటులో ఉంటాయి.[22]

---

20. చూడండి, **32:17** స్వర్గంలో ఉన్న భోగభాగ్యాలు ఎవ్వరూ ఊహించలేరు.
21. ఒక సెలయేరు పేరు తస్నీమ్, మరొక దానిపేరు సల్సబీల్.
22. చూడండి, **18:31**.

فَبِاَيِّ اٰلَآءِ رَبِّكُمَا تُكَذِّبٰنِ ﴿٥٥﴾

55. అయితే మీరిరువురు మీ ప్రభువు యొక్క ఏయే అనుగ్రహాలను నిరాకరిస్తారు?

فِيْهِنَّ قٰصِرٰتُ الطَّرْفِ لَمْ يَطْمِثْهُنَّ اِنْسٌ قَبْلَهُمْ وَلَا جَآنٌّ ﴿٥٦﴾

56. అందులో తమ దృష్టిని ఎల్లప్పుడూ క్రిందికి వంచి ఉంచే నిర్మల కన్యలుంటారు. వారిని ఇంతకు పూర్వం ఏ మానవుడు గానీ, ఏ జిన్నాతు గానీ తాకి ఉండడు.[23]

فَبِاَيِّ اٰلَآءِ رَبِّكُمَا تُكَذِّبٰنِ ﴿٥٧﴾

57. అయితే మీరిరువురు మీ ప్రభువు యొక్క ఏయే అనుగ్రహాలను నిరాకరిస్తారు?

كَاَنَّهُنَّ الْيَاقُوْتُ وَالْمَرْجَانُ ﴿٥٨﴾

58. వారు కెంపులను (మాణిక్యాలను) మరియు పగడాలను పోలి ఉంటారు.

فَبِاَيِّ اٰلَآءِ رَبِّكُمَا تُكَذِّبٰنِ ﴿٥٩﴾

59. అయితే మీరిరువురు మీ ప్రభువు యొక్క ఏయే అనుగ్రహాలను నిరాకరిస్తారు?

هَلْ جَزَآءُ الْاِحْسَانِ اِلَّا الْاِحْسَانُ ﴿٦٠﴾

60. సత్కార్యానికి మంచి ప్రతిఫలం తప్ప మరేమైనా ఉంటుందా?

فَبِاَيِّ اٰلَآءِ رَبِّكُمَا تُكَذِّبٰنِ ﴿٦١﴾

61. అయితే మీరిరువురు మీ ప్రభువు యొక్క ఏయే అనుగ్రహాలను నిరాకరిస్తారు?

وَمِنْ دُوْنِهِمَا جَنَّتٰنِ ﴿٦٢﴾

62. మరియు ఆ రెండే కాక ఇంకా రెండు స్వర్గవనాలు ఉంటాయి.

فَبِاَيِّ اٰلَآءِ رَبِّكُمَا تُكَذِّبٰنِ ﴿٦٣﴾

63. అయితే మీరిరువురు మీ ప్రభువు యొక్క ఏయే అనుగ్రహాలను నిరాకరిస్తారు?

مُدْهَآمَّتٰنِ ﴿٦٤﴾

64. అవి దట్టంగా ముదురుపచ్చగా ఉంటాయి.

فَبِاَيِّ اٰلَآءِ رَبِّكُمَا تُكَذِّبٰنِ ﴿٦٥﴾

65. అయితే మీరిరువురు మీ ప్రభువు యొక్క ఏయే అనుగ్రహాలను నిరాకరిస్తారు?

فِيْهِمَا عَيْنٰنِ نَضَّاخَتٰنِ ﴿٦٦﴾

66. ఆ రెండు తోటలలో పొంగి ప్రవహించే రెండు చెలమలుంటాయి.

فَبِاَيِّ اٰلَآءِ رَبِّكُمَا تُكَذِّبٰنِ ﴿٦٧﴾

67. అయితే మీరిరువురు మీ ప్రభువు యొక్క ఏయే అనుగ్రహాలను నిరాకరిస్తారు?

---

23. చూడండి, 56:35-36, 38:52.

68. ఆ రెండింటిలో ఫలాలు, ఖర్జూరాలు మరియు దానిమ్మలు ఉంటాయి.

فِيهِمَا فَاكِهَةٌ وَنَخْلٌ وَرُمَّانٌ ۝٦٨

69. అయితే మీరిరువురు మీ ప్రభువు యొక్క ఏయే అనుగ్రహాలను నిరాకరిస్తారు?

فَبِأَيِّ آلَاءِ رَبِّكُمَا تُكَذِّبَانِ ۝٦٩

70. వాటిలో గుణవంతులు, సౌందర్యవతులైన స్త్రీలు ఉంటారు.

فِيهِنَّ خَيْرَاتٌ حِسَانٌ ۝٧٠

71. అయితే మీరిరువురు మీ ప్రభువు యొక్క ఏయే అనుగ్రహాలను నిరాకరిస్తారు?

فَبِأَيِّ آلَاءِ رَبِّكُمَا تُكَذِّبَانِ ۝٧١

72. నిర్మలమైన, శీలవతులైన స్త్రీలు (హూర్) డేరాలలో ఉంటారు.[24]

حُورٌ مَقْصُورَاتٌ فِي الْخِيَامِ ۝٧٢

73. అయితే మీరిరువురు మీ ప్రభువు యొక్క ఏయే అనుగ్రహాలను నిరాకరిస్తారు?

فَبِأَيِّ آلَاءِ رَبِّكُمَا تُكَذِّبَانِ ۝٧٣

74. ఆ స్త్రీలను ఇంతకుముందు ఏ మానవుడు కాని, ఏ జిన్నాతుకాని తాకి ఉండడు.

لَمْ يَطْمِثْهُنَّ إِنْسٌ قَبْلَهُمْ وَلَا جَانٌّ ۝٧٤

75. అయితే మీరిరువురు మీ ప్రభువు యొక్క ఏయే అనుగ్రహాలను నిరాకరిస్తారు?

فَبِأَيِّ آلَاءِ رَبِّكُمَا تُكَذِّبَانِ ۝٧٥

76. వారు అందమైన తివాచీల మీద ఆకుపచ్చని దిండ్లకు ఆనుకొని కూర్చొని ఉంటారు.

مُتَّكِئِينَ عَلَىٰ رَفْرَفٍ خُضْرٍ وَعَبْقَرِيٍّ حِسَانٍ ۝٧٦

77. అయితే మీరిరువురు మీ ప్రభువు యొక్క ఏయే అనుగ్రహాలను నిరాకరిస్తారు?[25]

فَبِأَيِّ آلَاءِ رَبِّكُمَا تُكَذِّبَانِ ۝٧٧

---

24. చూడండి, **55:56, 52:20, 44:54, 38:52** మరియు **37:48.**

25. ఈ ఆయత్, ఈ సూరహ్‌లో **31** సార్లు వచ్చింది. అల్లాహ్(సు.తా.) ఈ సూరహ్‌లో స్వర్గంలో ప్రసాదించబడే అన్ని రకాల సౌకర్యాలను, భోగభాగ్యాలను వివరించిన తరువాత ఈ ప్రశ్న వేశాడు. అంతే కాక నరక శిక్ష తరువాత కూడా ఈ ప్రశ్న వేశాడు. అంటే మీరు దాని నుండి ఎందుకు తప్పించుకోవటానికి ప్రయత్నించరు? అని అర్థం. రెండవది: ఏమిటంటే, జిన్నాతులు కూడా మానవులవలే బుద్ధి మరియు మంచి చెడును అర్థం చేసుకునే విచక్షణాశక్తి కలిగిఉన్నారు. కావున వారు కూడా ఏక దైవారాధన చేయటానికి ఆజ్ఞాపించబడ్డారు. సర్వసృష్టిలో కేవలం ఈ రెండురకాల జీవులు మాత్రమే బుద్ధి మరియు విచక్షణాశక్తి ప్రసాదించబడటం వల్ల పరీక్షకు గురిచేయబడ్డారు. అందులో నెగ్గిన వారికి స్వర్గం మరియు నెగ్గని వారికి నరకం. మూడవది: అల్లాహ్ (సు.తా.) ప్రసాదించిన సుఖసంతోషాలను

78. మహిమాన్వితుడు మరియు పరమ దాత[26] అయిన నీ ప్రభువు పేరే సర్వశ్రేష్ఠమైనది.[27] (5/8)

تَبٰرَكَ اسْمُ رَبِّكَ ذِى الْجَلٰلِ وَالْاِكْرَامِ ﴿٧٨﴾

*****

అనుభవించటం ముస్త'హబ్. ఈ ఆయత్ మళ్ళీ మళ్ళీ చెప్పే నాలుగవ ఉద్దేశ్యం: అల్లాహ్‌కు అవిధేయులై ఉండటం నుండి ఆపటం. ఎందుకంటే ఆయనే (సు.తా.) ఈ అనుగ్రహాలన్నింటినీ ప్రసాదించాడు. కావున దైవప్రవక్త('స'అస) దీనికి జవాబుగా అన్నారు: 'ఓ మా ప్రభూ! మేము నీ యొక్క ఏ అనుగ్రహాన్ని కూడా నిరాకరించడంలేదు, సర్వస్తోత్రాలకు అర్హుడవు నీవే!' (తిర్మిజీ' అల్బానీ ప్రమాణీకం).

26. చూడండి, 55:27 వ్యాఖ్యానం 12.

27. *తబారక, బరకతున్:* అంటే ఎల్లప్పుడు శాశ్వతంగా ఉండే మేలు. ఆయన దగ్గర ఎల్లప్పుడు మేలే ఉంది. కొందరు దీని అర్థం, ఎంతో శుభదాయకమైనది, సర్వశ్రేష్ఠమైనది అని అన్నారు. ఆయన పేరే ఇంత శ్రేష్ఠమైనదైతే ఆయన స్వయంగా ఎంత గొప్పవాడు, మహిమగల వాడు మరియు శుభాలను ప్రసాదించేవాడు కాగలడు!

***

56. సూరహ్ అల్-వాఖి'అహ్

سُورَةُ الوَاقِعَةِ

అల్-వాఖి'అహ్: రానున్న సంఘటన. ఇది సంపదల సూరహ్ అని ప్రఖ్యాతి చెందింది. "దీనిని ప్రతిరోజు రాత్రి చదివేవాడు ఎన్నడూ పస్తులుండడు." కాని ఈ ప్రవచనం, ప్రమాణీకమైనది కాదు. (అల్బానీ). దీని పేరు మొదటి ఆయత్‌లో ఉంది. ఈ సమూహంలో ఇది 7వది, చివరిది. ఈ సూరాహ్‌లన్నీ దివ్యజ్ఞానం మరియు పరలోక జీవితాన్ని గురించి చర్చించాయి. ఈ సూరహ్ మక్కా మొదటి కాలానికి చెందింది. పునరుత్థానం గురించి ఇందు వివరాలున్నాయి. ఇందులో 96 ఆయతులు ఉన్నాయి.

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

అనంత కరుణామయుడు అపార కరుణాప్రదాత అయిన అల్లాహ్ పేరుతో

إِذَا وَقَعَتِ الْوَاقِعَةُ ①

1. * ఆ అనివార్య సంఘటన సంభవించినపుడు,[1]

لَيْسَ لِوَقْعَتِهَا كَاذِبَةٌ ②

2. అది సంభవించటంలో ఎలాంటి అసత్యం లేదు.

خَافِضَةٌ رَّافِعَةٌ ③

3. అది కొందరిని హీనపరుస్తుంది, మరి కొందరిని పైకెత్తుతుంది.[2]

إِذَا رُجَّتِ الْأَرْضُ رَجًّا ④

4. భూమి తీవ్రకంపనంతో కంపించినపుడు;

وَّبُسَّتِ الْجِبَالُ بَسًّا ⑤

5. మరియు పర్వతాలు పొడిగా మార్చబడినపుడు;

فَكَانَتْ هَبَاءً مُّنْبَثًّا ⑥

6. అప్పుడు వాటి దుమ్ము నలువైపులా నిండిపోయినపుడు;

وَّكُنْتُمْ أَزْوَاجًا ثَلٰثَةً ⑦

7. మరియు మీరు మూడు వర్గాలుగా విభజింపబడతారు.

1. అనివార్య సంఘటన అంటే, అంతిమ ఘడియ, పునరుత్థానదినం.
2. అల్లాహ్ (సు.తా.) ఆజ్ఞలను అనుసరించిన వారు పైకెత్తబడతారు. వాటిని తిరస్కరించినవారు హీనపరచబడతారు.

فَأَصْحَٰبُ ٱلْمَيْمَنَةِ مَآ أَصْحَٰبُ ٱلْمَيْمَنَةِ ۝٨

8. ఇక కుడిపక్షం వారు, ఆ కుడిపక్షము వారు ఎంత (అదృష్టవంతులు)![3]

وَأَصْحَٰبُ ٱلْمَشْـَٔمَةِ مَآ أَصْحَٰبُ ٱلْمَشْـَٔمَةِ ۝٩

9. మరికొందరు వామపక్షం వారుంటారు,[4] ఆ వామపక్షపు వారు ఎంత (దౌర్భాగ్యులు)!

وَٱلسَّٰبِقُونَ ٱلسَّٰبِقُونَ ۝١٠

10. మరియు (ఇహలోకంలో విశ్వాసంలో) ముందున్న వారు (స్వర్గంలో కూడా) ముందుంటారు.

أُو۟لَٰٓئِكَ ٱلْمُقَرَّبُونَ ۝١١

11. అలాంటి వారు (అల్లాహ్) సాన్నిధ్యాన్ని పొందుతారు.

فِى جَنَّٰتِ ٱلنَّعِيمِ ۝١٢

12. వారు సర్వసుఖాలు గల స్వర్గవనాలలో ఉంటారు.

ثُلَّةٌ مِّنَ ٱلْأَوَّلِينَ ۝١٣

13. మొదటి తరాల వారిలో నుండి చాలా మంది;

وَقَلِيلٌ مِّنَ ٱلْءَاخِرِينَ ۝١٤

14. మరియు తరువాత తరాలవారిలో నుండి కొంతమంది.

عَلَىٰ سُرُرٍ مَّوْضُونَةٍ ۝١٥

15. (బంగారు) జలతారు అల్లిన ఆసనాల మీద;

مُّتَّكِـِٔينَ عَلَيْهَا مُتَقَٰبِلِينَ ۝١٦

16. ఒకరికొకరు ఎదురెదురుగా, వాటిమీద దిండ్లకు ఆనుకొని కూర్చొని ఉంటారు.[5]

يَطُوفُ عَلَيْهِمْ وِلْدَٰنٌ مُّخَلَّدُونَ ۝١٧

17. వారిచుట్టు ప్రక్కలలో చిరంజీవులైన (నిత్యబాల్యంగల) బాలురు (సేవకులు) తిరుగుతూ ఉంటారు.

بِأَكْوَابٍ وَأَبَارِيقَ وَكَأْسٍ مِّن مَّعِينٍ ۝١٨

18. (మధువు) ప్రవహించే చెలమల నుండి నింపిన పాత్రలు, గిన్నెలు మరియు కప్పులతో!

---

3. కుడి పక్షం వారంటే తమ కర్మపత్రాలు కుడి చేతిలో ఇవ్వబడేవారు. అంటే స్వర్గానికి అర్హులైనవారు. చూడండి, **74:39**.

4. వామ (ఎడమ) పక్షం వారు అంటే తమ కర్మపత్రాలు ఎడమచేతిలో ఇవ్వబడిన వారు. అంటే నరకానికి అర్హులైనవారు. చూడండి, **90:19**.

5. చూడండి, **15:47**.

لَّا يُصَدَّعُونَ عَنْهَا وَلَا يُنزِفُونَ ﴿١٩﴾

19. దాని వలన వారికి తలనొప్పి గానీ లేక మత్తు గానీ కలుగదు.

وَفَاكِهَةٍ مِّمَّا يَتَخَيَّرُونَ ﴿٢٠﴾

20. మరియు వారు కోరే పండ్లూ, ఫలాలు ఉంటాయి.

وَلَحْمِ طَيْرٍ مِّمَّا يَشْتَهُونَ ﴿٢١﴾

21. మరియు వారు ఇష్టపడే పక్షుల మాంసం.[6]

وَحُورٌ عِينٌ ﴿٢٢﴾

22. మరియు అందమైన కన్నులు గల సుందరాంగులు (హూరున్);

كَأَمْثَالِ اللُّؤْلُؤِ الْمَكْنُونِ ﴿٢٣﴾

23. దాచబడిన ముత్యాలవలే!

جَزَاءً بِمَا كَانُوا يَعْمَلُونَ ﴿٢٤﴾

24. ఇదంతా వారు చేస్తూ ఉండిన వాటికి (సత్కార్యాలకు) ప్రతిఫలంగా!

لَا يَسْمَعُونَ فِيهَا لَغْوًا وَلَا تَأْثِيمًا ﴿٢٥﴾

25. అందులో వారు వ్యర్థమైన మాటలు గానీ, పాప విషయాలు గానీ వినరు.[7]

إِلَّا قِيلًا سَلَامًا سَلَامًا ﴿٢٦﴾

26. "శాంతి (సలాం) శాంతి (సలాం)!" అనే మాటలు తప్ప![8]

وَأَصْحَابُ الْيَمِينِ مَا أَصْحَابُ الْيَمِينِ ﴿٢٧﴾

27. మరియు కుడి పక్షం వారు, ఆ కుడి పక్షం వారు ఎంత (అదృష్టవంతులు)!

فِي سِدْرٍ مَّخْضُودٍ ﴿٢٨﴾

28. వారు ముళ్ళు లేని సిద్ర వృక్షాల మధ్య![9]

وَطَلْحٍ مَّنضُودٍ ﴿٢٩﴾

29. మరియు పండ్లగెలలతో నిండిన అరటి చెట్లు,

---

6. 'నేను నా సద్వర్తనులైన దాసుల కొరకు సిద్ధపరచి ఉంచినదాన్ని ఇంతవరకూ ఏ కన్నూ చూడలేదు, ఏ చెవీ వినలేదు మరియు ఏ మానవ హృదయం (మనస్సు) కూడా ఊహించలేదు.' (బు'ఖారీ, ముస్లిం, తిర్మిజీ' - అబూహురైరహ్ కథనం, ఇంకా చూడండి, **32:17**).

7. ప్రాపంచిక జీవితంలో పోట్లాటలు, ఏవగింపులు, అసహ్యాలు స్వంత అన్నదమ్ముల మధ్య కూడా తప్పవు. కాని స్వర్గవాసుల మధ్య ఇటువంటి వ్యర్థపు మాటలు ఎన్నడూ జరుగవు.

8. చూడండి, **19:62**.

9. చూడండి, **53:14**.

وَّظِلٍّ مَّمْدُوْدٍ ۙ﴿۳۰﴾

30. మరియు వ్యాపించి ఉన్న నీడలు,[10]

وَّمَآءٍ مَّسْكُوْبٍ ۙ﴿۳۱﴾

31. మరియు ఎల్లపుడు ప్రవహించే నీరు,

وَّفَاكِهَةٍ كَثِيْرَةٍ ۙ﴿۳۲﴾

32. మరియు సమృద్ధిగా ఉన్న పండ్లు ఫలాలు,

لَّا مَقْطُوْعَةٍ وَّلَا مَمْنُوْعَةٍ ۙ﴿۳۳﴾

33. ఎడతెగకుండా మరియు అంతం కాకుండా (ఉండే వనాలలో);

وَّفُرُشٍ مَّرْفُوْعَةٍ ؕ﴿۳۴﴾

34. మరియు ఎత్తైన ఆసనాల మీద (కూర్చొని) ఉంటారు.[11]

اِنَّآ اَنْشَاْنٰهُنَّ اِنْشَآءً ۙ﴿۳۵﴾

35. నిశ్చయంగా, మేము వారిని ప్రత్యేక సృష్టిగా సృష్టించాము;

فَجَعَلْنٰهُنَّ اَبْكَارًا ۙ﴿۳۶﴾

36. మరియు వారిని (నిర్మలమైన) కన్యలుగా చేశాము;[12]

عُرُبًا اَتْرَابًا ۙ﴿۳۷﴾

37. వారు ప్రేమించే వారుగానూ, సమ వయస్సుగల వారుగానూ (ఉంటారు);[13]

لِّاَصْحٰبِ الْيَمِيْنِ ؕ﴿۳۸﴾

38. కుడి పక్షం వారి కొరకు.

ثُلَّةٌ مِّنَ الْاَوَّلِيْنَ ۙ﴿۳۹﴾

39. అందులో చాలామంది మొదటి తరాలకు చెందిన వారుంటారు;

وَثُلَّةٌ مِّنَ الْاٰخِرِيْنَ ؕ﴿۴۰﴾

40. మరియు తరువాత తరాల వారిలో నుండి కూడా చాలామంది ఉంటారు.

وَاَصْحٰبُ الشِّمَالِ ۙ۬ مَآ اَصْحٰبُ الشِّمَالِ ؕ﴿۴۱﴾

41. ఇక వామ (ఎడమ) పక్షంవారు; ఆ వామ పక్షంవారు ఎంత (దౌర్భాగ్యులు)?

---

10. చూడండి, **4:57**.
11. కొందరు వ్యాఖ్యాతలు: 'ఫురుషిన్' శబ్దానికి, భార్యలు అని అర్థమిచ్చారు. మరియు 'మర్ఫూ'అతిన్' అంటే మంచి, పెద్ద స్థానాలు గలవారు అని.
12. సద్వర్తనులైన స్త్రీలు చనిపోయినప్పుడు ఎంత వృద్ధులుగా ఉన్నా, పునరుత్థాన దినమున యవ్వన కన్యలుగా లేపబడతారు. వారు నిత్యం యవ్వన స్థితిలోనే ఉంటారు.
13. చూడండి, **38:52** మరియు **78:33**.

فِي سَمُومٍ وَحَمِيمٍ ٤٢

42. వారు దహించే నరకాగ్నిలో మరియు సలసల కాగే నీటిలో;

وَظِلٍّ مِّن يَحْمُومٍ ٤٣

43. మరియు నల్లటి పొగ ఛాయలో (ఉంటారు).

لَّا بَارِدٍ وَلَا كَرِيمٍ ٤٤

44. అది చల్లగానూ ఉండదు మరియు ఓదార్చేది గానూ ఉండదు;

إِنَّهُمْ كَانُوا قَبْلَ ذَٰلِكَ مُتْرَفِينَ ٤٥

45. నిశ్చయంగా, వారు ఇంతకు ముందు చాలా భోగభాగ్యాలలో పడిఉండిరి;

وَكَانُوا يُصِرُّونَ عَلَى الْحِنثِ الْعَظِيمِ ٤٦

46. మరియు వారు మూర్ఖపు పట్టుతో ఘోరమైన పాపాలలో పడిఉండిరి;

وَكَانُوا يَقُولُونَ أَئِذَا مِتْنَا وَكُنَّا تُرَابًا وَعِظَامًا أَإِنَّا لَمَبْعُوثُونَ ٤٧

47. మరియు వారు ఇలా అనేవారు: 'ఏమీ? మేము మరణించి, మట్టిగా మరియు ఎముకలుగా మారిపోయిన తరువాత కూడా మరల బ్రతికించి లేపబడతామా?

أَوَآبَاؤُنَا الْأَوَّلُونَ ٤٨

48. "మరియు పూర్వీకులైన మా తాత ముత్తాతలు కూడానా?"

قُلْ إِنَّ الْأَوَّلِينَ وَالْآخِرِينَ ٤٩

49. వారితో ఇలా అను: "నిశ్చయంగా, పూర్వీకులు మరియు తరువాత వారు కూడాను!

لَمَجْمُوعُونَ إِلَىٰ مِيقَاتِ يَوْمٍ مَّعْلُومٍ ٥٠

50. "వారందరూ ఆ నిర్ణీత రోజు, ఆ సమయమున సమావేశపరచబడతారు.

ثُمَّ إِنَّكُمْ أَيُّهَا الضَّالُّونَ الْمُكَذِّبُونَ ٥١

51. "ఇక నిశ్చయంగా మార్గభ్రష్టులైన ఓ అసత్యవాదులారా!

لَآكِلُونَ مِن شَجَرٍ مِّن زَقُّومٍ ٥٢

52. "మీరు జఖ్ఖూమ్ చెట్టు (ఫలాల)ను తింటారు.[14]

فَمَالِئُونَ مِنْهَا الْبُطُونَ ٥٣

53. "దానితో కడుపులు నింపుకుంటారు.

فَشَارِبُونَ عَلَيْهِ مِنَ الْحَمِيمِ ٥٤

54. "తరువాత, దాని మీద సలసల కాగే నీరు త్రాగుతారు.

---

14. చూడండి, **38:52** మరియు **78:33**.

فَشٰرِبُوْنَ شُرْبَ الْهِيْمِ ۝٥٥

55. "వాస్తవానికి మీరు దానిని దప్పిక గొన్న ఒంటెలవలే త్రాగుతారు."

هٰذَا نُزُلُهُمْ يَوْمَ الدِّيْنِ ۝٥٦

56. తీర్పుదినం నాడు (ఈ వామ పక్షం వారికి లభించే) ఆతిథ్యం ఇదే!

نَحْنُ خَلَقْنٰكُمْ فَلَوْلَا تُصَدِّقُوْنَ ۝٥٧

57. మిమ్మల్ని మేమే సృష్టించాము; అయితే మీరెందుకు ఇది సత్యమని నమ్మరు?

اَفَرَءَيْتُمْ مَّا تُمْنُوْنَ ۝٥٨

58. ఏమీ? మీరెప్పుడైనా, మీరు విసర్జించే వీర్యబిందువును గమనించారా?

ءَاَنْتُمْ تَخْلُقُوْنَهٗۤ اَمْ نَحْنُ الْخٰلِقُوْنَ ۝٥٩

59. ఏమీ? మీరా, దానిని సృష్టించేవారు? లేక మేమా దాని సృష్టికర్తలము?

نَحْنُ قَدَّرْنَا بَيْنَكُمُ الْمَوْتَ وَمَا نَحْنُ بِمَسْبُوْقِيْنَ ۝٦٠

60. మేమే మీకోసం మరణం నిర్ణయించాము మరియు మమ్మల్ని అధిగమించేది ఏదీ లేదు;

عَلٰۤى اَنْ نُّبَدِّلَ اَمْثَالَكُمْ وَنُنْشِئَكُمْ فِيْ مَا لَا تَعْلَمُوْنَ ۝٦١

61. మీ రూపాలను మార్చివేసి మీరు ఎరుగని (ఇతర రూపంలో) మిమ్మల్ని సృష్టించటం నుండి.

وَلَقَدْ عَلِمْتُمُ النَّشْاَةَ الْاُوْلٰى فَلَوْلَا تَذَكَّرُوْنَ ۝٦٢

62. మరియు వాస్తవానికి మీ మొదటి సృష్టిని గురించి మీరు తెలుసుకున్నారు, అయితే మీరెందుకు గుణపాఠం నేర్చుకోరు?

اَفَرَءَيْتُمْ مَّا تَحْرُثُوْنَ ۝٦٣

63. మీరు నాటే, విత్తనాలను గురించి, మీరెప్పుడైనా ఆలోచించారా?

ءَاَنْتُمْ تَزْرَعُوْنَهٗۤ اَمْ نَحْنُ الزّٰرِعُوْنَ ۝٦٤

64. మీరా వాటిని పండించేది? లేక మేమా వాటిని పండించేవారము?

لَوْ نَشَآءُ لَجَعَلْنٰهُ حُطَامًا فَظَلْتُمْ تَفَكَّهُوْنَ ۝٦٥

65. మేము తలచుకుంటే, దానిని పొట్టుగా మార్చివేయగలం, అప్పుడు మీరు ఆశ్చర్యంలో పడిపోతారు.

اِنَّا لَمُغْرَمُوْنَ ۝٦٦

66. (మీరు అనేవారు): "నిశ్చయంగా, మేము పాడైపోయాము!

بَلْ نَحْنُ مَحْرُومُونَ ٦٧

67. "కాదుకాదు, మేము దరిద్రుల మయ్యాము!" అని.

أَفَرَءَيْتُمُ الْمَآءَ الَّذِي تَشْرَبُونَ ٦٨

68. ఏమీ? మీరు ఎప్పుడైనా మీరు త్రాగే నీటిని గురించి ఆలోచించారా?

ءَأَنتُمْ أَنزَلْتُمُوهُ مِنَ الْمُزْنِ أَمْ نَحْنُ الْمُنزِلُونَ ٦٩

69. మీరా దానిని మేఘాల నుండి కురిపించే వారు? లేక మేమా దానిని కురిపించేవారము?

لَوْ نَشَآءُ جَعَلْنَاهُ أُجَاجًا فَلَوْلَا تَشْكُرُونَ ٧٠

70. మేము తలచుకుంటే దానిని ఎంతో ఉప్పుగా ఉండేలా చేసేవారము! అయినా మీరెందుకు కృతజ్ఞతలు చూపరు?

أَفَرَءَيْتُمُ النَّارَ الَّتِي تُورُونَ ٧١

71. మీరు రాజేసే అగ్నిని గమనించారా?

ءَأَنتُمْ أَنشَأْتُمْ شَجَرَتَهَآ أَمْ نَحْنُ الْمُنشِـُٔونَ ٧٢

72. దాని వృక్షాన్ని పుట్టించినవారు మీరా? లేక దానిని ఉత్పత్తి చేసినది మేమా?[15]

نَحْنُ جَعَلْنَاهَا تَذْكِرَةً وَمَتَاعًا لِّلْمُقْوِينَ ٧٣

73. మేము దానిని (నరకాగ్నిని), గుర్తు చేసేదిగా మరియు ప్రయాణీకులకు (అవసరం గలవారికి) ప్రయోజనకారిగా చేశాము.[16]

فَسَبِّحْ بِاسْمِ رَبِّكَ الْعَظِيمِ ٧٤

74. కావున సర్వోత్తముడైన నీ ప్రభువు నామాన్ని స్తుతించు. (3/4)

فَلَآ أُقْسِمُ بِمَوَاقِعِ النُّجُومِ ٧٥

75. * ఇక నేను నక్షత్రాల స్థానాల (కక్ష్యల) సాక్షిగా చెబుతున్నాను.

وَإِنَّهُ لَقَسَمٌ لَّوْ تَعْلَمُونَ عَظِيمٌ ٧٦

76. మరియు నిశ్చయంగా, మీరు గమనించ గలిగితే, ఈ శపథం ఎంతో గొప్పది!

إِنَّهُ لَقُرْءَانٌ كَرِيمٌ ٧٧

77. నిశ్చయంగా ఈ ఖుర్ఆన్ దివ్యమైనది.

15. అంటే అన్ని రకాల ఇంధనం, బొగ్గు, పెట్రోలు, మొదలైనవి చెట్ల నుంచే వస్తాయని.

16. హదీస్'లో మూడు వస్తువుల నుండి ఎవ్వరినీ ఆపకూడదని ఉంది: అవి నీరు, ఆహారం మరియు అగ్ని, (అబూ-దావూద్, సునన్ ఇబ్నె-మాజా ఇబ్నె-కసీ'ర్ వ్యాఖ్యానం).

78. సురక్షితమైన[17] గ్రంథంలో ఉన్నది.

فِىْ كِتٰبٍ مَّكْنُوْنٍ ۝٧٨

79. దానిని[18] పరిశుద్ధులు తప్ప మరెవ్వరూ తాకలేరు.

لَّا يَمَسُّهٗۤ اِلَّا الْمُطَهَّرُوْنَ ۝٧٩

80. ఇది సర్వలోకాల ప్రభువు తరఫు నుండి అవతరింపజేయబడింది.

تَنْزِيْلٌ مِّنْ رَّبِّ الْعٰلَمِيْنَ ۝٨٠

81. ఏమీ? మీరు ఈ సందేశాన్ని[19] తేలికగా తీసుకుంటున్నారా?

اَفَبِهٰذَا الْحَدِيْثِ اَنْتُمْ مُّدْهِنُوْنَ ۝٨١

82. మరియు (అల్లాహ్) మీకు ప్రసాదిస్తున్న జీవనోపాధికి(కృతజ్ఞతలు) చూపక, వాస్తవానికి ఆయనను మీరు తిరస్కరిస్తున్నారా?[20]

وَتَجْعَلُوْنَ رِزْقَكُمْ اَنَّكُمْ تُكَذِّبُوْنَ ۝٨٢

83. అయితే (చనిపోయే వాడి) ప్రాణం గొంతులోనికి వచ్చినపుడు, మీరెందుకు (ఆపలేరు)?

فَلَوْلَاۤ اِذَا بَلَغَتِ الْحُلْقُوْمَ ۝٨٣

84. మరియు అప్పుడు మీరు (ఏమీ చేయలేక) చూస్తూ ఉండిపోతారు.

وَاَنْتُمْ حِيْنَئِذٍ تَنْظُرُوْنَ ۝٨٤

85. మరియు అప్పుడు, మేము అతనికి మీ కంటే చాలా దగ్గరలో ఉంటాము, కాని మీరు చూడలేకపోతారు.[21]

وَنَحْنُ اَقْرَبُ اِلَيْهِ مِنْكُمْ وَلٰكِنْ لَّا تُبْصِرُوْنَ ۝٨٥

86. ఒకవేళ మీరు ఎవరి అదుపాజ్ఞలో (ఆధీనంలో) లేరనుకుంటే,

فَلَوْلَاۤ اِنْ كُنْتُمْ غَيْرَ مَدِيْنِيْنَ ۝٨٦

87. మీరు సత్యవంతులే అయితే దానిని (ఆ ప్రాణాన్ని) ఎందుకు తిరిగి రప్పించుకోలేరు?

تَرْجِعُوْنَهَاۤ اِنْ كُنْتُمْ صٰدِقِيْنَ ۝٨٧

---

17. అంటే లౌ'హె మ'హ్ఫూ''జ్.

18. దానిని అంటే లౌ'హె మ'హ్ఫూ''జ్ మరియు పరిశుద్ధులు అంటే దైవదూతలు, అని కొందరి అభిప్రాయం. మరికొందరు దానిని అంటే - ఖుర్ఆన్, అని అన్నారు. దానిని ఆకాశంనుండి అవతరింపజేస్తున్నవారు కేవలం దైవదూతలే! సత్యతిరస్కారులు అపోహలు లేపినట్లు, షైతానులు కాదు. ఎందుకంటే వారు దానిని తాకలేరు. చూడండి, **85:21-22**.

19. సందేశమంటే ఇక్కడ ఖుర్ఆన్ అని హదీస్‌లో పేర్కొనబడింది.

20. పైది ఇబ్నె-కసీ'ర్ తాత్పర్యం. ము'హమ్మద్ జూనాగఢి గారి తాత్పర్యం ఈ విధంగా ఉంది: 'మరియు మీరు తిరస్కరిస్తూ ఉండటమే మీ జీవనోపాధిగా చేసుకుంటున్నారా?'

21. ఇక్కడ కొందరు అల్లాహ్ (సు.తా.) తన జ్ఞానంతో మీ దగ్గరలో ఉన్నాడనీ, మరికొందరు ఇక్కడ దీని భావం ప్రాణం తీసే దైవదూతలనీ వ్యాఖ్యానించారు.

فَأَمَّآ إِن كَانَ مِنَ ٱلْمُقَرَّبِينَ ﴿٨٨﴾

88. కాని అతడు (మరణించేవాడు), (అల్లాహ్) సాన్నిధ్యాన్ని పొందినవాడైతే![22]

فَرَوْحٌ وَرَيْحَانٌ وَجَنَّتُ نَعِيمٍ ﴿٨٩﴾

89. అతని కొరకు సుఖసంతోషాలు మరియు తృప్తి మరియు పరమానందకరమైన స్వర్గవనం ఉంటాయి.

وَأَمَّآ إِن كَانَ مِنْ أَصْحَٰبِ ٱلْيَمِينِ ﴿٩٠﴾

90. మరియు ఎవడైతే కుడిపక్షం వారికి చెందిన వాడో![23]

فَسَلَٰمٌ لَّكَ مِنْ أَصْحَٰبِ ٱلْيَمِينِ ﴿٩١﴾

91. అతనితో: "నీకు శాంతి కలుగుగాక (సలాం)! నీవు కుడిపక్షంవారిలో చేరావు." (అని అనబడుతుంది).

وَأَمَّآ إِن كَانَ مِنَ ٱلْمُكَذِّبِينَ ٱلضَّآلِّينَ ﴿٩٢﴾

92. మరియు ఎవడైతే, అసత్యవాదులు, మార్గభ్రష్టులైన వారిలో చేరుతాడో![24]

فَنُزُلٌ مِّنْ حَمِيمٍ ﴿٩٣﴾

93. అతని ఆతిథ్యానికి సలసల కాగే నీరు ఉంటుంది.

وَتَصْلِيَةُ جَحِيمٍ ﴿٩٤﴾

94. మరియు భగభగమండే నరకాగ్ని ఉంటుంది.

إِنَّ هَٰذَا لَهُوَ حَقُّ ٱلْيَقِينِ ﴿٩٥﴾

95. నిశ్చయంగా, ఇది రూఢి అయిన నమ్మదగిన సత్యం!

فَسَبِّحْ بِٱسْمِ رَبِّكَ ٱلْعَظِيمِ ﴿٩٦﴾

96. కావున సర్వోత్తముడైన నీ ప్రభువు పేరును స్తుతించు.[25]

*****

---

22. సూరహ్ మొదట్లో పేర్కొన్న మూడు రకాల వారిలో వీరు మొదటి రకానికి చెందినవారు.

23. వీరు రెండవ రకానికి చెందిన వారు.

24. వీరు మూడవరకానికి చెందినవారు. వీరు అస్'హాబ్ అల్‌మష్అమ అని, ఈ సూరహ్ మొదట్లో పేర్కొనబడ్డారు.

25. 'హదీస్'లో వచ్చింది: రెండు పదాలు అల్లాహ్(సు.తా.)కు ఎంతో ప్రియమైనవి. ఉచ్చరించటానికి సులభమైనవి మరియు ప్రతిఫలం రీత్యా బరువైనవి. "సుబ్'హా నల్లాహి వ బి'హమ్‌దిహీ, సుబ్'హానల్లాహిల్ 'అ''జీమ్!" ('స'హీ'హ్ బు'ఖారీ, 'స'హీ'హ్ ముస్లిం).

***

57. సూరహ్ అల్-'హదీద్

سُورَةُ الحَدِيد

ఈ సూరాహ్ 8వ హిజ్రీ ప్రాంతంలో మదీనాలో అవతరింపజేయబడింది. ఇందులో 29 ఆయతులు ఉన్నాయి. అల్ 'హదీదు: ఇనుము. దీనిపేరు 25వ ఆయత్ నుండి తీసుకో బడింది. ఇంతవరకు దాదాపు 9/10 వంతులు ఖుర్ఆన్ పూర్తి అయ్యింది. మిగిలిన 1/10 భాగాన్ని 2భాగాలలో విభజించవచ్చు. మొదటి దానిలో 10 సూరాహ్‌లు ఉన్నాయి, 57-66 వరకు. ఇవన్నీ మదీనాలో అవతరింపజేయబడ్డాయి. ప్రతి ఒక్కటి సాంఘిక జీవితపు ఒక విషయాన్ని వివరిస్తోంది. రెండవ భాగంలో 48 సూరాహ్‌లు, 67-114 వరకు ఉన్నాయి. ఇవి చిన్నచిన్న మక్కా సూరాహ్‌లు, కొన్ని తప్ప. ప్రతి ఒక్కటి ధర్మ విషయాలను బోధిస్తోంది. ఈ సూరహ్ వినయవిధేయతలను బోధిస్తోంది, అహంకారాన్ని ఖండిస్తోంది.

بِسۡمِ ٱللَّهِ ٱلرَّحۡمَٰنِ ٱلرَّحِيمِ

అనంత కరుణామయుడు అపార కరుణాప్రదాత అయిన అల్లాహ్ పేరుతో

سَبَّحَ لِلَّهِ مَا فِي ٱلسَّمَٰوَٰتِ وَٱلۡأَرۡضِۖ وَهُوَ ٱلۡعَزِيزُ ٱلۡحَكِيمُ ١

1. ఆకాశాలలోను మరియు భూమిలోనూ ఉన్న సమస్తం అల్లాహ్ పవిత్రతను కొనియాడు తుంటాయి.[1] మరియు ఆయనే సర్వ శక్తిమంతుడు, మహావివేకవంతుడు.

لَهُۥ مُلۡكُ ٱلسَّمَٰوَٰتِ وَٱلۡأَرۡضِۖ يُحۡيِۦ وَيُمِيتُۖ وَهُوَ عَلَىٰ كُلِّ شَيۡءٖ قَدِيرٌ ٢

2. ఆకాశాలపై మరియు భూమిపై సామ్రాజ్యాధిపత్యం ఆయనదే. ఆయనే జీవనమిచ్చేవాడు మరియు మరణమిచ్చే వాడు. మరియు ఆయనే ప్రతిదీ చేయగల సమర్థుడు.

هُوَ ٱلۡأَوَّلُ وَٱلۡأٓخِرُ وَٱلظَّٰهِرُ وَٱلۡبَاطِنُۖ وَهُوَ بِكُلِّ شَيۡءٍ عَلِيمٌ ٣

3. ఆయనే ప్రథమం మరియు ఆయనే అంతం[2] మరియు ఆయనే ప్రత్యక్షుడు మరియు ఆయనే పరోక్షుడు.[3] మరియు ఆయనే ప్రతిదాని

1. చూడండి, 17:44, 21:79.
2. దైవప్రవక్త ('స'అస) ప్రవచనం: 'కాలం, అనేది మానవుని జ్ఞానపరిధికి మించినది, కాని దానిని అల్లాహ్ (సు.తా.) సృష్టించాడు.'
3. ప్రతి వస్తువు చివరకు అల్లాహ్ (సు.తా.) వద్దకే చేరుతుంది. ఎందుకంటే ఆయన (సు.తా.) ప్రతిదానికి మూలం. ఆయన ప్రతిదానికి మరే ఇతర దానికంటే తన జ్ఞానపరంగా సమీపంలో ఉన్నాడు.
అల్-అవ్వలు(73): ***The First,*** ప్రథముడు. మొట్ట మొదటి వాడు, ఆద్యుడు, సర్వసృష్టిరాసుల సృష్టికి పూర్వమే ఉన్నవాడు.
అల్-ఆఖరు(74): ***The Last,*** అంతిముడు. The End. అంతిమ, కడపటి, చివరికి మిగిలే వాడు, సర్వసృష్టిరాసుల వినాశం తరువాతకూడా ఉండేవాడు.

గురించి జ్ఞానం గలవాడు.

هُوَ الَّذِيْ خَلَقَ السَّمٰوٰتِ وَالْاَرْضَ فِيْ سِتَّةِ اَيَّامٍ ثُمَّ اسْتَوٰى عَلَى الْعَرْشِ ؕ يَعْلَمُ مَا يَلِجُ فِي الْاَرْضِ وَمَا يَخْرُجُ مِنْهَا وَمَا يَنْزِلُ مِنَ السَّمَآءِ وَمَا يَعْرُجُ فِيْهَا ؕ وَهُوَ مَعَكُمْ اَيْنَ مَا كُنْتُمْ ؕ وَاللّٰهُ بِمَا تَعْمَلُوْنَ بَصِيْرٌ ۝٤

4. ఆయనే ఆకాశాలను మరియు భూమిని ఆరు దినములలో (అయ్యామ్‌లలో) సృష్టించిన వాడు, తరువాత ఆయన సింహాసనాన్ని ('అర్ష్‌ను) అధిష్ఠించాడు.[4] భూమిలోకి పోయేది మరియు దానినుండి బయటికి వచ్చేది మరియు ఆకాశంనుండి దిగేది మరియు దానిలోకి ఎక్కేది అంతా ఆయనకు తెలుసు.[5] మరియు మీరెక్కడున్నా ఆయన మీతోపాటు ఉంటాడు. మరియు అల్లాహ్ మీరు చేసేదంతా చూస్తున్నాడు.

لَهٗ مُلْكُ السَّمٰوٰتِ وَالْاَرْضِ ؕ وَاِلَى اللّٰهِ تُرْجَعُ الْاُمُوْرُ ۝٥

5. ఆకాశాలపై మరియు భూమిపై సామ్రాజ్యాధిపత్యం ఆయనదే మరియు అన్ని వ్యవహారాలు (నిర్ణయానికై) అల్లాహ్ వైపునకే తీసుకుపోబడతాయి.

يُوْلِجُ الَّيْلَ فِي النَّهَارِ وَيُوْلِجُ النَّهَارَ فِي الَّيْلِ ؕ وَهُوَ عَلِيْمٌ ۢ بِذَاتِ الصُّدُوْرِ ۝٦

6. ఆయనే రాత్రిని పగటిలోకి ప్రవేశింప జేస్తాడు మరియు పగటిని రాత్రిలోకి ప్రవేశింప జేస్తాడు.[6] మరియు ఆయనకు హృదయాలలో ఉన్న విషయాలన్నీ బాగా తెలుసు.

اٰمِنُوْا بِاللّٰهِ وَرَسُوْلِهٖ وَاَنْفِقُوْا مِمَّا جَعَلَكُمْ مُّسْتَخْلَفِيْنَ فِيْهِ ؕ فَالَّذِيْنَ اٰمَنُوْا مِنْكُمْ وَاَنْفَقُوْا لَهُمْ اَجْرٌ كَبِيْرٌ ۝٧

7. అల్లాహ్‌ను మరియు ఆయన ప్రవక్తను విశ్వసించండి, ఆయన మిమ్మల్ని ఉత్తరాధి కారులుగా జేసిన వాటినుండి (దానంగా)

అజ్-'జాహిరు(**75**): ***The Evident,*** *ప్రత్యక్షుడు.* Ascendant or Predominant, over all things, The Outward. గోచరుడు, బాహ్యం.

అల్-బాతిను(**76**): ***The Hidden,*** *పరోక్షుడు.* He who knows the secret and hidden things. He who is veiled from the eyes and imaginations of created beings. అగోచరుడు, దృష్టికిగోచరించని, గోప్యమైన, మరగైనవాడు. ఇవి అల్లాహ్(సు.తా.) అత్యుత్తమ పేర్లు.

4. చూడండి, **7:54; 10:3, 32:4** మొదలైన వాటిలో ఈ వాక్యం ఉంది.

5. చూడండి, **34:2**.

6. అంటే కొన్ని దినాలు రాత్రి పెద్దది పగలు చిన్నదిగా ఉంటాయి, మరికొన్ని దినాలు పగలు పెద్దది మరియు రాత్రి చిన్నదిగా ఉంటాయి.

ఖర్చుపెట్టండి.[7] మీలో ఎవరైతే విశ్వసించి తమ ధనాన్ని (దానముగా) ఖర్చుచేస్తారో, వారికి గొప్ప ప్రతిఫలం ఉంటుంది.

وَمَا لَكُمْ لَا تُؤْمِنُونَ بِاللّٰهِ ۚ وَالرَّسُولُ يَدْعُوكُمْ لِتُؤْمِنُوا بِرَبِّكُمْ وَقَدْ أَخَذَ مِيثَاقَكُمْ إِنْ كُنْتُمْ مُؤْمِنِينَ ﴿٨﴾

8. మరియు మీకేమయింది? మీరు (వాస్తవానికి) విశ్వాసులే అయితే? మీ రెందుకు అల్లాహ్‌ను విశ్వసించరు? మరియు ప్రవక్త, మిమ్మల్ని మీ ప్రభువును విశ్వసించండని పిలుస్తున్నాడు మరియు వాస్తవానికి మీచేత ప్రమాణం కూడా చేయించుకున్నాడు.[8]

هُوَ الَّذِي يُنَزِّلُ عَلَىٰ عَبْدِهِ آيَاتٍ بَيِّنَاتٍ لِيُخْرِجَكُمْ مِنَ الظُّلُمَاتِ إِلَى النُّورِ ۚ وَإِنَّ اللّٰهَ بِكُمْ لَرَءُوفٌ رَحِيمٌ ﴿٩﴾

9. తన దాసుని (ము'హమ్మద్)పై స్పష్టమైన ఆయాత్ (సూచనలు) అవతరింప జేసేవాడు ఆయనే! అతను వాటి ద్వారా మిమ్మల్ని అంధకారంనుండి వెలుతురులోకి తీసుకురావటానికి. మరియు నిశ్చయంగా, అల్లాహ్ మిమ్మల్ని ఎంతో కనికరించేవాడు, అపార కరుణాప్రదాత.

وَمَا لَكُمْ أَلَّا تُنْفِقُوا فِي سَبِيلِ اللّٰهِ وَلِلّٰهِ مِيرَاثُ السَّمَاوَاتِ وَالْأَرْضِ ۚ لَا يَسْتَوِي مِنْكُمْ مَنْ أَنْفَقَ مِنْ قَبْلِ الْفَتْحِ وَقَاتَلَ ۚ أُولَٰئِكَ أَعْظَمُ دَرَجَةً مِنَ الَّذِينَ أَنْفَقُوا مِنْ بَعْدُ وَقَاتَلُوا ۚ وَكُلًّا وَعَدَ اللّٰهُ الْحُسْنَىٰ ۚ وَاللّٰهُ بِمَا تَعْمَلُونَ خَبِيرٌ ﴿١٠﴾

10. మరియు మీకేమయింది? మీరెందుకు అల్లాహ్ మార్గంలో ఖర్చుపెట్టడం లేదు? ఆకాశాలు మరియు భూమి యొక్క వారసత్వం అల్లాహ్‌కే చెందుతుంది.[9] (మక్కా) విజయానికి ముందు (అల్లాహ్ మార్గంలో) ఖర్చుపెట్టిన వారితో మరియు పోరాడిన వారితో, (మక్కా విజయం తరువాత పోరాడిన వారు మరియు ఖర్చుపెట్టిన వారు) సమానులు కాజాలరు! అలాంటి వారి స్థానం (విజయం తరువాత అల్లాహ్ మార్గంలో) ఖర్చుపెట్టిన మరియు

---

7. మానవుడు: 'నా సొమ్ము, నా సొమ్ము' అంటాడు. వాస్తవానికి, (1) నీవు తిని త్రాగి ఖర్చు చేసింది, (2) నీవు తొడిగి చించింది మరియు (3) నీవు అల్లాహ్ (సు.తా.) మార్గంలో ఖర్చు చేసింది మాత్రమే నీ సొమ్ము. వీటిని విడిచి మిగతాదంతా ఇతరులదే. ('స'హీ'హ్ ముస్లిం; ముస్నద్ అ'హ్మద్, 4/24).
8. చూడండి, 7:172 అల్లాహ్ (సు.తా.) తన దాసుల చేత ఈ ప్రమాణం చేయించాడు.
9. చూడండి, 15:23.

పోరాడిన వారికంటే గొప్పది. కాని వారందరికీ అల్లాహ్ ఉత్తమమైన (ప్రతిఫల) వాగ్దానం చేశాడు.[10] మరియు మీరు చేసేదంతా అల్లాహ్ బాగా ఎరుగును.

مَنْ ذَا الَّذِي يُقْرِضُ اللَّهَ قَرْضًا حَسَنًا فَيُضَاعِفَهُ لَهُ وَلَهُ أَجْرٌ كَرِيمٌ ﴿١١﴾

11. అల్లాహ్‌కు ఉత్తమమైన అప్పు ఇచ్చే వాడు ఎవడు? ఆయన దానిని ఎన్నోరెట్లు హెచ్చించి తిరిగి అతనికి ఇస్తాడు[11] మరియు అతనికి శ్రేష్ఠమైన ప్రతిఫలం (స్వర్గం) ఉంటుంది.

يَوْمَ تَرَى الْمُؤْمِنِينَ وَالْمُؤْمِنَاتِ يَسْعَىٰ نُورُهُمْ بَيْنَ أَيْدِيهِمْ وَبِأَيْمَانِهِمْ بُشْرَاكُمُ الْيَوْمَ جَنَّاتٌ تَجْرِي مِنْ تَحْتِهَا الْأَنْهَارُ خَالِدِينَ فِيهَا ذَٰلِكَ هُوَ الْفَوْزُ الْعَظِيمُ ﴿١٢﴾

12. ఆ దినమున నీవు విశ్వాసులైన పురుషులను మరియు విశ్వాసులైన స్త్రీలను చూస్తే, వారి వెలుగు, వారి ముందునుండి మరియు వారి కుడివైపు నుండి పరిగెత్తుతూ ఉంటుంది.[12] (వారితో ఇలా అనబడుతుంది): "ఈ రోజు మీకు క్రింద సెలయేర్లు ప్రవహించే స్వర్గవనాల శుభవార్త ఇవ్వబడుతోంది, మీరందులో శాశ్వతంగా ఉంటారు! ఇదే ఆ గొప్ప విజయం."[13]

---

10. దైవప్రవక్త ('స'అస) ప్రవచనం: "మీరు నా అనుచరు (ర'ది.'అన్హుమ్)లను ఎవ్వరినీ నిందించకండి. ఎవరిచేతిలో నా ప్రాణముందో ఆయన (సు.తా.) ప్రమాణం మీలో ఎవడైనా ఉ'హుద్ పర్వతమంత బంగారాన్ని అల్లాహ్ (సు.తా.) మార్గంలో ఖర్చుచేసినా, అది నా అనుచరుడు ('స'హాబి) ఖర్చుచేసిన ఒక్క 'ముద్' లేక సగం 'ముద్'తో సమానం కాజాలదు." ('స'హీ'హ్ బు'ఖారీ, 'స'హీ'హ్ ముస్లిం).

11. ఇటువంటి వాక్యం కోసం చూడండి, **2:245** అల్లాహ్ (సు.తా.)కు మంచి అప్పు ఇవ్వడం అంటే అల్లాహ్ (సు.తా.) మార్గంలో ఖర్చుచేయటం లేక దానం చేయటం. మానవుడు అల్లాహ్ (సు.తా.) మార్గంలో ఖర్చుచేసేది, అతనికి అల్లాహ్ (సు.తా.) అనుగ్రహించి ప్రసాదించినవే! అయినా అల్లాహ్ (సు.తా.) దానిని అప్పుగా పేర్కొనటం కేవలం ఆయన (సు.తా.) అనుగ్రహం మరియు కనికరం. ఆయన (సు.తా.) దానికి అదే విధంగా ప్రతిఫల మొసంగుతాడు, ఏవిధంగానైతే అప్పుతీర్చడం విధిగా చేయబడిందో!

12. ఈ విషయం పుల్‌సరాత్‌పై జరుగుతుంది. ఈ జ్యోతి వారి సత్కార్యాల ఫలితం. దానివల్ల వారు సులభంగా స్వర్గపు త్రోవను ముగించుకుంటారు. ఇబ్నెకసీ'ర్‌లో మరియు ఇబ్నెజరీర్‌లో 'వ బి అయ్‌మానిహిమ్,'ను ఇలాబోధించారు: 'వారి కుడిచేతులలో వారి కర్మపత్రాలుంటాయి.'

13. ఈ పలుకులు వారి స్వాగతంకొరకు వేచిఉండే దైవదూతలు ('అలైహిమ్. స.) పలుకుతారు.

يَوْمَ يَقُولُ الْمُنٰفِقُوْنَ وَالْمُنٰفِقٰتُ لِلَّذِيْنَ اٰمَنُوا انْظُرُوْنَا نَقْتَبِسْ مِنْ نُّوْرِكُمْ ۚ قِيْلَ ارْجِعُوْا وَرَآءَكُمْ فَالْتَمِسُوْا نُوْرًا ۗ فَضُرِبَ بَيْنَهُمْ بِسُوْرٍ لَّهٗ بَابٌ ۗ بَاطِنُهٗ فِيْهِ الرَّحْمَةُ وَظَاهِرُهٗ مِنْ قِبَلِهِ الْعَذَابُ ﴿١٣﴾

13. ఆ రోజు కపటవిశ్వాసులైన పురుషులు మరియు కపటవిశ్వాసులైన స్త్రీలు విశ్వాసులతో ఇలా అంటారు:[14] "మీరు మా కొరకు కొంచెం వేచి ఉండండి, మేము మీ వెలుగునుండి కొంచెం తీసుకుంటాము."[15] వారితో ఇలా అనబడుతుంది: "మీరు వెనుకకు మరలిపొండి, తరువాత వెలుగు కొరకు వెదకండి!" అప్పుడు వారి మధ్య ఒకగోడ నిలబెట్టబడుతుంది. దానికి ఒక ద్వారముంటుంది, దాని లోపలివైపు కారుణ్యముంటుంది[16] మరియు దాని బయట వైపు శిక్ష ఉంటుంది.[17]

يُنَادُوْنَهُمْ اَلَمْ نَكُنْ مَّعَكُمْ ۗ قَالُوْا بَلٰى وَلٰكِنَّكُمْ فَتَنْتُمْ اَنْفُسَكُمْ وَتَرَبَّصْتُمْ وَارْتَبْتُمْ وَغَرَّتْكُمُ الْاَمَانِيُّ حَتّٰى جَآءَ اَمْرُ اللّٰهِ وَغَرَّكُمْ بِاللّٰهِ الْغَرُوْرُ ﴿١٤﴾

14. (బయట నున్న కపటవిశ్వాసులు) ఇలా అరుస్తారు: "ఏమీ? మేము మీతో పాటు ఉండే వాళ్ళం కాదా?" (విశ్వాసులు) ఇలా జవాబిస్తారు: "ఎందుకు ఉండలేదు? కానీ వాస్తవానికి మిమ్మల్ని మీరు స్వయంగా పరీక్షకు గురిచేసుకున్నారు. మీరు మా (నాశనంకోసం) వేచిఉన్నారు. మరియు మీరు (పునరుత్థానాన్ని) సందేహిస్తూ ఉన్నారు మరియు మీ తుచ్ఛమైన కోరికలు మిమ్మల్ని మోసపుచ్చాయి. చివరకు అల్లాహ్ నిర్ణయం వచ్చింది. మరియు ఆ మోసగాడు (షై'తాన్) మిమ్మల్ని అల్లాహ్ విషయంలో మోసపుచ్చాడు.[18]

فَالْيَوْمَ لَا يُؤْخَذُ مِنْكُمْ فِدْيَةٌ وَّلَا مِنَ الَّذِيْنَ كَفَرُوْا ۗ مَاْوٰىكُمُ النَّارُ ۗ هِيَ مَوْلٰىكُمْ ۗ وَبِئْسَ الْمَصِيْرُ ﴿١٥﴾

15. కావున ఈ రోజు మీ నుండి ఏ విధమైన పరిహారం తీసుకోబడదు. మరియు సత్య తిరస్కారుల నుండి కూడా తీసుకోబడదు. మీ నివాసం నరకమే, అదే మీ ఆశ్రయం.[19] ఎంతచెడ్డ గమ్యస్థానం!" (7/8)

---

14. చూడండి, **29:11**.

15. కపటవిశ్వాసులైన స్త్రీ పురుషులు కొంతదూరం విశ్వాసుల వెలుగులో నడిచిన తరువాత, అల్లాహ్ (సు.తా.) వారిపై చీకటిని విధిస్తాడు. అప్పుడు వారు అలా పలుకుతారు.

16. అంటే స్వర్గం.

17. అంటే నరకం.

18. చూడండి, **31:33**.

19. మౌలా: కార్యకర్త, యజమాని, సంరక్షకుడు, కర్తవ్యాన్ని నిర్వహించేవాడు స్నేహితుడు, సహచరుడు, ఎల్లప్పుడు తోడుగా ఉండువాడు. ఇక్కడ నరకపు కర్తవ్యం శిక్ష విధించటమే కదా!

16. * ఏమీ? విశ్వాసుల హృదయాలు అల్లాహ్ ప్రస్తావవనతో కృంగిపోయి, ఆయన అవతరింపజేసిన సత్యానికి విధేయులయ్యే సమయం ఇంకా రాలేదా? పూర్వ గ్రంథ ప్రజల్లాగా వారు కూడా మారిపోకూడదు. ఎందు కంటే చాలాకాలం గడిచిపోయినందుకు వారి హృదయాలు కఠినమైపోయాయి. మరియు వారిలో చాలామంది అవిధేయులు (ఫాసిఖూన్) ఉన్నారు.[20]

أَلَمْ يَأْنِ لِلَّذِينَ ءَامَنُوٓا۟ أَن تَخْشَعَ قُلُوبُهُمْ لِذِكْرِ ٱللَّهِ وَمَا نَزَلَ مِنَ ٱلْحَقِّ وَلَا يَكُونُوا۟ كَٱلَّذِينَ أُوتُوا۟ ٱلْكِتَٰبَ مِن قَبْلُ فَطَالَ عَلَيْهِمُ ٱلْأَمَدُ فَقَسَتْ قُلُوبُهُمْ ۖ وَكَثِيرٌ مِّنْهُمْ فَٰسِقُونَ ﴿١٦﴾

17. బాగా తెలుసుకోండి! నిశ్చయంగా అల్లాహ్, భూమి చనిపోయిన తరువాత, దానికి మళ్ళీ జీవం పోస్తాడు. వాస్తవానికి మేము ఈ సూచనలను మీకు స్పష్టంగా తెలుపుతున్నాము, బహుశా మీరు అర్థం చేసుకుంటారని.

ٱعْلَمُوٓا۟ أَنَّ ٱللَّهَ يُحْىِ ٱلْأَرْضَ بَعْدَ مَوْتِهَا ۚ قَدْ بَيَّنَّا لَكُمُ ٱلْءَايَٰتِ لَعَلَّكُمْ تَعْقِلُونَ ﴿١٧﴾

18. నిశ్చయంగా, విధిదానం ('జకాత్) చేసే పురుషులు మరియు విధిదానం చేసే స్త్రీలు మరియు అల్లాహ్‌కు మంచి అప్పు ఇచ్చేవారికి, ఆయన దానిని ఎన్నోరెట్లు పెంచి (తిరిగి) ఇస్తాడు.[21] మరియు వారికి గొప్ప ప్రతిఫలం ఉంటుంది.

إِنَّ ٱلْمُصَّدِّقِينَ وَٱلْمُصَّدِّقَٰتِ وَأَقْرَضُوا۟ ٱللَّهَ قَرْضًا حَسَنًا يُضَٰعَفُ لَهُمْ وَلَهُمْ أَجْرٌ كَرِيمٌ ﴿١٨﴾

19. మరియు ఎవరైతే అల్లాహ్‌ను మరియు ఆయన ప్రవక్తలను విశ్వసిస్తారో, అలాంటి వారే సత్యసంధులైన (విశ్వాసులు). మరియు వారే తమ ప్రభువువద్ద అమర వీరులు. వారికి వారి ప్రతి ఫలం మరియు జ్యోతి లభిస్తాయి. కాని ఎవరైతే సత్యాన్ని తిరస్కరిస్తారో మరియు మా

وَٱلَّذِينَ ءَامَنُوا۟ بِٱللَّهِ وَرُسُلِهِۦٓ أُو۟لَٰٓئِكَ هُمُ ٱلصِّدِّيقُونَ ۖ وَٱلشُّهَدَآءُ عِندَ رَبِّهِمْ لَهُمْ أَجْرُهُمْ وَنُورُهُمْ ۖ وَٱلَّذِينَ كَفَرُوا۟ وَكَذَّبُوا۟ بِـَٔايَٰتِنَآ أُو۟لَٰٓئِكَ أَصْحَٰبُ ٱلْجَحِيمِ ﴿١٩﴾

---

20. చూడండి, 5:13.

21. ఒకదానికి పదిరెట్లు, ఏడువందలరెట్లు లేక అంతకంటే అధికంగా కూడా ఇస్తాడు. ఈ ఎక్కువరెట్ల పుణ్యం వారి మాలిన్యరహితం, ఆవశ్యకత మరియు ఖర్చుచేసిన చోటు మరియు కాలాన్ని బట్టి ఉంటాయి. ఏ విధంగానైతే ఇంతకు ముందు పేర్కొనబడిందో ఫ'త్హ్ మక్కాకు మొదట ఖర్చు చేసిన వారికి, దాని తరువాత ఖర్చుచేసిన వారికంటే ఎక్కువ పుణ్యముందని.

ఆయతులనుఅబద్ధాలనిఅంటారో,అలాంటి వారు తప్పక భగభగమండే నరకాగ్ని వాసులవు తారు.

إِعْلَمُوٓا۟ أَنَّمَا ٱلْحَيَوٰةُ ٱلدُّنْيَا لَعِبٌ وَلَهْوٌ وَزِينَةٌ وَتَفَاخُرٌۢ بَيْنَكُمْ وَتَكَاثُرٌ فِى ٱلْأَمْوَٰلِ وَٱلْأَوْلَٰدِ ۖ كَمَثَلِ غَيْثٍ أَعْجَبَ ٱلْكُفَّارَ نَبَاتُهُۥ ثُمَّ يَهِيجُ فَتَرَىٰهُ مُصْفَرًّا ثُمَّ يَكُونُ حُطَٰمًا ۖ وَفِى ٱلْءَاخِرَةِ عَذَابٌ شَدِيدٌ وَمَغْفِرَةٌ مِّنَ ٱللَّهِ وَرِضْوَٰنٌ ۚ وَمَا ٱلْحَيَوٰةُ ٱلدُّنْيَآ إِلَّا مَتَٰعُ ٱلْغُرُورِ ﴿٢٠﴾

20. బాగా తెలుసుకోండి! నిశ్చయంగా, ఇహలోక జీవితం, ఒక ఆట మరియు ఒక వినోదం మరియు ఒక శృంగారం మరియు మీరు పరస్పరం గొప్పలు చెప్పుకోవడం మరియు సంపద మరియు సంతానం విషయంలో ఆధిక్యత పొందటానికి ప్రయత్నించడం మాత్రమే.[22] దాని దృష్టాంతం ఆ వర్షంవలే ఉంది: దాని (వర్షం) వల్ల పెరిగే పైరు రైతులకు ఆనందం కలిగిస్తుంది.[23] ఆ పిదప అది ఎండి పోయి పసుపుపచ్చగా మారిపోతుంది. ఆ పిదప అది పొట్టుగా మారిపోతుంది. కాని పరలోక జీవితంలో మాత్రం (దుష్టులకు) బాధాకరమైన శిక్ష మరియు (సత్పురుషులకు) అల్లాహ్ నుండి క్షమాపణ మరియు ఆయన ప్రసన్నత ఉంటాయి. కావున ఇహలోక జీవితం కేవలం మోసగించే బోగభాగ్యాలు మాత్రమే.

سَابِقُوٓا۟ إِلَىٰ مَغْفِرَةٍ مِّن رَّبِّكُمْ وَجَنَّةٍ عَرْضُهَا كَعَرْضِ ٱلسَّمَآءِ وَٱلْأَرْضِ أُعِدَّتْ لِلَّذِينَ ءَامَنُوا۟ بِٱللَّهِ وَرُسُلِهِۦ ۚ ذَٰلِكَ فَضْلُ ٱللَّهِ يُؤْتِيهِ مَن يَشَآءُ ۚ وَٱللَّهُ ذُو ٱلْفَضْلِ ٱلْعَظِيمِ ﴿٢١﴾

21. మీ ప్రభువు క్షమాపణ వైపునకు మరియు ఆకాశం మరియు భూమి యొక్క వైశాల్యమంతటివిశాలమైన స్వర్గం వైపునకు పరుగెత్తండి. అది అల్లాహ్ మరియు ఆయన ప్రవక్తలను విశ్వసించే వారి కొరకు సిద్ధపరచబడి ఉంది. ఇది అల్లాహ్ అనుగ్రహం, ఆయన తాను కోరిన వారికి దానిని ప్రసాదిస్తాడు. మరియు అల్లాహ్ అనుగ్రహశాలి, సర్వోత్తముడు.

مَآ أَصَابَ مِن مُّصِيبَةٍ فِى ٱلْأَرْضِ وَلَا فِىٓ أَنفُسِكُمْ إِلَّا فِى كِتَٰبٍ مِّن قَبْلِ أَن نَّبْرَأَهَآ ۚ إِنَّ ذَٰلِكَ عَلَى ٱللَّهِ يَسِيرٌ ﴿٢٢﴾

22. భూమి మీద గానీ లేదా స్వయంగా మీ మీద గానీ విరుచుకుపడే ఏ ఆపద అయినా సరే! మేము దానిని సంభవింపజేయకముందే

22. చూడండి, **38:27** మరియు **23:115**.

23. అల్ కుఫ్ఫారు: అంటే ఇక్కడ రైతు అనే అర్థంలో వాడబడింది. అంటే దాచేవాడు, రైతు భూమిలో విత్తనాలను దాచుతాడు. అదేవిధంగా సత్యతిరస్కారుల హృదయాలలో అల్లాహ్ (సు.తా.) మరియు అంతిమదినపు తిరస్కారం దాగి ఉంటుంది.

గ్రంథంలో వ్రాయబడకుండా లేదు. నిశ్చయంగా, ఇది అల్లాహ్‌కు ఎంతో సులభం.[24]

لِّكَيْلَا تَأْسَوْا عَلَىٰ مَا فَاتَكُمْ وَلَا تَفْرَحُوا بِمَا آتَاكُمْ ۗ وَاللَّهُ لَا يُحِبُّ كُلَّ مُخْتَالٍ فَخُورٍ ﴿٢٣﴾

23. ఇదంతా మీరు పోయినదానికి నిరాశ చెందకూడదని మరియు మీకు ఇచ్చినదానికి సంతోషంతో ఉప్పొంగిపోరాదని.[25] మరియు అల్లాహ్ బడాయీలు చెప్పుకునే వారూ, గర్వించే వారూ అంటే ఇష్టపడడు.

الَّذِينَ يَبْخَلُونَ وَيَأْمُرُونَ النَّاسَ بِالْبُخْلِ ۗ وَمَن يَتَوَلَّ فَإِنَّ اللَّهَ هُوَ الْغَنِيُّ الْحَمِيدُ ﴿٢٤﴾

24. ఎవరైతే స్వయంగా లోభత్వం చూపుతూ[26] ఇతరులను కూడా లోభత్వానికి పురికొలుపుతారో మరియు ఎవడైతే (సత్యం నుండి) వెనుదిరుగుతాడో వాడు (తెలుసు కోవాలి), నిశ్చయంగా అల్లాహ్ స్వయం సమృద్ధుడు, సర్వస్తోత్రాలకు అర్హుడని!

لَقَدْ أَرْسَلْنَا رُسُلَنَا بِالْبَيِّنَاتِ وَأَنزَلْنَا مَعَهُمُ الْكِتَابَ وَالْمِيزَانَ لِيَقُومَ النَّاسُ بِالْقِسْطِ ۖ وَأَنزَلْنَا الْحَدِيدَ فِيهِ بَأْسٌ شَدِيدٌ وَمَنَافِعُ لِلنَّاسِ وَلِيَعْلَمَ اللَّهُ مَن يَنصُرُهُ وَرُسُلَهُ بِالْغَيْبِ ۚ إِنَّ اللَّهَ قَوِيٌّ عَزِيزٌ ﴿٢٥﴾

25. వాస్తవానికి, మేము మా సందేశ హరులను స్పష్టమైన సూచనలనిచ్చి పంపాము మరియు వారితో బాటు గ్రంథాన్ని అవతరింపజేశాము. మరియు మానవులు న్యాయశీలురుగా మెలగటానికి త్రాసును కూడా పంపాము[27] మరియు ఇనుమును కూడా ప్రసాదించాము. అందులో గొప్పశక్తి ఉంది, మరియు మానవులకు ఎన్నో ప్రయోజనా లున్నాయి.[28] మరియు (ఇదంతా) అల్లాహ్ అగోచరుడైన తనకు మరియు తన ప్రవక్తలకు ఎవడు సహాయకుడవుతాడో చూడటానికి

---

24. అల్లాహ్(సు.తా.)కు జరిగిందీ, జరగబోయేదీ అన్నివిషయాల జ్ఞానముంది. కాబట్టి ఆయన (సు.తా.) సృష్టిని ఆరంభించకముందే అంతా ఒకగ్రంథంలో వ్రాసిపెట్టాడు. అదే ఖద్ర్/తఖ్దీర్, (స.ముస్లిం).

25. మూమిన్ బాధ కలిగినప్పుడు సహనం వహిస్తాడు మరియు సంతోషం కలిగినప్పుడు అల్లాహ్ (సు.తా.)కు కృతజ్ఞుడవుతాడు. ఎందుకంటే అతను అది తన శ్రమ కాదు అల్లాహ్ (సు.తా.) యొక్క అనుగ్రహమని నమ్ముతాడు.

26. అంటే అల్లాహ్ (సు.తా.) మార్గంలో ఖర్చుచేయటంలో లోభత్వం. చూడండి, **4:36-37**.

27. మీ'జాన్: అంటే త్రాసు ఇక్కడ న్యాయం అని అర్థం.

28. ఇనుమువల్ల ఎన్నో ఉపయోగాలు ఉన్నాయి. ఇది భూమిలో విస్తారంగా దొరుకుతుంది.

చేశాడు. నిశ్చయంగా, అల్లాహ్ మహా బలశాలి, సర్వ శక్తిమంతుడు.

وَلَقَدْ أَرْسَلْنَا نُوحًا وَإِبْرَٰهِيمَ وَجَعَلْنَا فِى ذُرِّيَّتِهِمَا ٱلنُّبُوَّةَ وَٱلْكِتَٰبَ ۖ فَمِنْهُم مُّهْتَدٍ ۖ وَكَثِيرٌ مِّنْهُمْ فَٰسِقُونَ ﴿٢٦﴾

26. మరియు వాస్తవంగా మేము నూ'హ్‌ను మరియు ఇబ్రాహీమ్‌ను పంపాము. మరియు వారిద్దరి సంతానంలో ప్రవక్తపదవినీ మరియు గ్రంథాన్ని ఉంచాము. కాని వారి సంతతిలో కొందరు మార్గదర్శకత్వం మీద ఉన్నారు, కాని వారిలో చాలామంది అవిధేయులు (ఫాసిఖూన్) ఉన్నారు.

ثُمَّ قَفَّيْنَا عَلَىٰٓ ءَاثَٰرِهِم بِرُسُلِنَا وَقَفَّيْنَا بِعِيسَى ٱبْنِ مَرْيَمَ وَءَاتَيْنَٰهُ ٱلْإِنجِيلَ ۖ وَجَعَلْنَا فِى قُلُوبِ ٱلَّذِينَ ٱتَّبَعُوهُ رَأْفَةً وَرَحْمَةً وَرَهْبَانِيَّةً ٱبْتَدَعُوهَا مَا كَتَبْنَٰهَا عَلَيْهِمْ إِلَّا ٱبْتِغَآءَ رِضْوَٰنِ ٱللَّهِ فَمَا رَعَوْهَا حَقَّ رِعَايَتِهَا ۖ فَـَٔاتَيْنَا ٱلَّذِينَ ءَامَنُوا۟ مِنْهُمْ أَجْرَهُمْ ۖ وَكَثِيرٌ مِّنْهُمْ فَٰسِقُونَ ﴿٢٧﴾

27. ఆ తరువాత చాలామంది ప్రవక్తలను మేము వారి తరువాత పంపాము. మరియు మర్యమ్ కుమారుడు ఈసాను కూడా పంపాము మరియు అతనికి ఇంజీల్‌ను ప్రసాదించాము. మరియు అతనిని అనుసరించే వారి హృదయాలలో మేము జాలిని, కరుణను కలిగించాము, కాని సన్యాసాన్ని[29] వారే స్వయంగా కల్పించు కున్నారు. మేము దానిని వారిపై విధించలేదు, కాని అల్లాహ్ ప్రసన్నతను పొందగోరి వారే దానిని విధించుకున్నారు, కాని వారు దానిని పాటించవలసిన విధంగా నిజాయితీతో పాటించలేదు. కావున వారిలో విశ్వసించిన వారికి వారి ప్రతిఫలాన్ని ప్రసాదించాము. కాని వారిలో చాలామంది అవిధేయులు (ఫాసిఖూన్) ఉన్నారు.

---

29. కఠోరమైన సన్యాసాన్ని వారే (క్రైస్తవులే) తమపైతాము విధించుకున్నారు. వారుప్రాపంచిక జీవితానికి విలువఇవ్వలేదు. దీనిని ఖుర్ఆన్ ఖండిస్తుంది. చూడండి, **2:143**. రఅఫతన్ - అంటే జాలి, కనికరం, దయ. రుహ్బానియ్యాహ్ - అంటే త్యాగం, విడిచిపెట్టడం. అంటే ప్రాపంచిక విషయాలను త్యజించటం. అంటే సన్యాసత్వం స్వీకరించటం. ఇది వారే స్వయంగాకల్పించు కున్నారు. అల్లాహ్ (సు.తా.) దీనిని విధించలేదు. వారు అల్లాహ్ (సు.తా.)ను సంతోషపరచాలని దీనిని అవలంబించారు. కాని అల్లాహ్ (సు.తా.) తాను చూపిన మార్గంపై నడిచే వారితోనే సంతోషపడతాడు. దానిలో క్రొత్తవిషయాలను పుట్టించి వాటిని అవలంబించే వారితో కాదు.

***

يَٰٓأَيُّهَا ٱلَّذِينَ ءَامَنُوا۟ ٱتَّقُوا۟ ٱللَّهَ وَءَامِنُوا۟ بِرَسُولِهِۦ يُؤْتِكُمْ كِفْلَيْنِ مِن رَّحْمَتِهِۦ وَيَجْعَل لَّكُمْ نُورًا تَمْشُونَ بِهِۦ وَيَغْفِرْ لَكُمْ ۚ وَٱللَّهُ غَفُورٌ رَّحِيمٌ ﴿٢٨﴾

28. ఓ విశ్వాసులారా! అల్లాహ్ యందు భయభక్తులు కలిగి ఉండండి, మరియు ఆయన సందేశహరుణ్ణి విశ్వసించండి, ఆయన (అల్లాహ్) మీకు రెట్టింపు కరుణను ప్రసాదిస్తాడు మరియు వెలుగును ప్రసాదిస్తాడు, మీరు అందులో నడుస్తారు మరియు ఆయన మిమ్మల్ని క్షమిస్తాడు. మరియు అల్లాహ్ ఎంతో క్షమాశీలుడు, అపార కరుణాప్రదాత.

لِّئَلَّا يَعْلَمَ أَهْلُ ٱلْكِتَٰبِ أَلَّا يَقْدِرُونَ عَلَىٰ شَىْءٍ مِّن فَضْلِ ٱللَّهِ ۙ وَأَنَّ ٱلْفَضْلَ بِيَدِ ٱللَّهِ يُؤْتِيهِ مَن يَشَآءُ ۚ وَٱللَّهُ ذُو ٱلْفَضْلِ ٱلْعَظِيمِ ﴿٢٩﴾

29. అల్లాహ్ అనుగ్రహం మీద తమకు ఎలాంటి అధికారం లేదని మరియు నిశ్చయంగా, అనుగ్రహం కేవలం అల్లాహ్ చేతిలో ఉందని మరియు ఆయన తాను కోరిన వారికి దానిని ప్రసాదిస్తాడని, పూర్వ గ్రంథప్రజలు తెలుసుకోవాలి. మరియు అల్లాహ్ అనుగ్రహశాలి, సర్వోత్తముడు.

*****